RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 198 ISSUE NO : 198 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శుక్రవారం, జనవరి 30, 2026 Friday, January, 30 , 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి

# అమిత్ షా రాక

**- ప్రచారం కోసం అమిత్ షా, నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలిపిన రామచందర్ రావు**

**- 10 రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వెల్లడి**

**- అమెరికా నుంచి తిరిగి వచ్చాక కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం జాతీయ నేతలు కూడా వస్తున్నారని ఆయన వెల్లడించారు. పది రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తామని, ఉత్తర తెలంగాణలో ఒక సభ, దక్షిణ తెలంగాణలో మరో సభ నిర్వహిస్తామని అన్నారు. మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన, ఈ నెలాఖరున స్వదేశానికి రానున్నారు. ఆ తర్వాత మున్సిపల్ఎన్నికల కోసం ప్రచారంచేస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాలగూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటిస్తారు. ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి రోజు 890 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది బీజేపీ అభ్యర్థులు ఉన్నారు.



## మేడారంలో గద్దెలపై వనదేవతల

# ఆగమనం

**- అట్టహాసంగా గద్దెపై చేరుకున్న సారలమ్మ**

**- జంపన్నవాగు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన వైనం**

**- అడుగడుగునా భక్తుల నీరాజనాలు**

**మేడారం,తెలంగాణ దిశ :** లక్షలాది భక్తుల భక్తిశ్రద్ధల నడుమ మేడారం మహాజాతర తొలి ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సారలమ్మ నిన్న రాత్రి అట్టహాసంగా మేడారంలోని గద్దెపైకి చేరుకుంది. అమ్మ ఆగమనంతో మేడారం పరిసరాలు దివ్యానుభూ తితో నిండిపోయాయి. కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయం నుంచి బుధవారం రాత్రి 7.38 గంటలకు అమ్మ ఊరేగింపు ప్రారంభమైంది. సంప్రదాయ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వా నాల మధ్య సారలమ్మ జంపన్నవాగు వద్దకు రాత్రి 8.48 గంటలకు చేరుకుంది. అక్కడ కొద్దిసేపు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అశేష భక్తజనం నడుమ అమ్మను మేడారంకు తీసుకువచ్చారు. తొలుత సారలమ్మ ఆలయాన్ని పూజారుల కుటుంబ సభ్యులు శుద్ధి చేసి, లోపల బయట ముగ్గులు వేసి, మామిడి తోరణాలు, బంతిపూలతో అందంగా అలంకరిం చారు. అనంతరం రహస్య పూజలు నిర్వహించగా, ఆలయం వెలుపల ఆదివాసీ కళాకారులు డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ అమ్మను కీర్తించారు. సారలమ్మ రూపమైన కుంకుమ భరిణను ప్రధాన పూజారి కాక సారయ్య తలపై ఎత్తుకొని ఆలయం వెలుపల అడుగు పెట్టగానే భక్తుల ఉత్సాహం తారాస్థాయికి చేరింది.



## భారత్-యూరోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందం..

## అమెరికా వాణిజ్య ప్రతినిధి

# కీలక వ్యాఖ్యలు

**- ఈ ఒప్పందానికి సంబంధించిన వివరాలను పరిశీలించానన్న అమెరికా వాణిజ్య ప్రతినిధి**

**- దీని వల్ల భారత్‌కే ఎక్కువ ప్రయోజనం ఉంటుందన్న జెమిసన్ గ్రీర్**

**- ఈ ఒప్పందం ద్వారా భారత్‌దే పైచేయి అవుతుందని వ్యాఖ్య**

ఢిల్లీ,: భారత్–యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అమెరికా స్పందించింది. ఈ మేరకు అగ్రరాజ్యం వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కొన్ని వివరాలను పరిశీలించానని, దీని వల్ల భారత్‌కే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అన్నారు. ఐరోపా మార్కెట్‌లో భారత్‌కు ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. దీంతో ఈ ఒప్పందం ద్వారా భారత్‌ది పైచేయి అవుతుందని అన్నారు. భారతీయ నిపుణులకు ఐరోపా దేశాల్లో ఎక్కువ అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశీయ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తు చేశారు. మా దేశంలోకి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై అధిక టారిఫ్ విధిస్తుండటంతో పలు దేశాలు తమ ఉత్పత్తుల కోసం ఇతర మార్కెట్ల వైపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఈయూ, భారత్ మధ్య ఒప్పందం కుదిరినట్లు వెల్లడించారు.

**అదిలాబాద్,తెలంగాణ దిశ :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల గంట మోగించింది. ఎన్నికల కోడ్ అమలు చేయడమేకుండా ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా ప్రకటించింది. ఎన్నికల ప్రక్రియ బుధ వారంతో ప్రారంభమై వచ్చేనెల 13నఎన్నికల ఫలితాలతో ముగిసే విధంగా షెడ్యూలు ఖరారైంది. దీంతో జిల్లాలో మున్సిపల్ ఎన్నికల హడావుడి ప్రారంభం అయింది .నిర్మల్ జిల్లా లో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీ లు ఉండగా నిర్మల్ జనరల్ మహిళకు ఖానాపూర్ భైంసా మున్సిపాలిటీలను జనరల్ కు కేటాయించారు. నిర్మల్ మున్సిపాలిటీలో మొ త్తం 42 వార్డులు, భైంసాలో 26 ఖానాపూర్ లో 12 వార్డులు ఉండగా ఇప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ స్థానాలను అధికారికంగా ప్రకటించారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 1,69,285 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నిర్మల్‌లో 42 వార్డులు, భైంసాలో 26, ఖానాపూర్‌లో 12 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో రాజకీయ పార్టీలో హైడ్రామా నెలకొనగా పోటీ చేసే అభ్యర్థులు టెన్షన్ పరమమైంది. మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి భారత రాష్ట్ర సమితి ఎంఐఎం ప్రధాన పార్టీలతో పాటు ఆమ్ ఆద్మీ కమ్యూనిస్టులు జనసేన తదితర పార్టీలు ఎన్నికల బరిలో తమ అభ్యర్థులను నిలబెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి.




## పార్టీలు హైడ్రామా..

# అభ్యర్థుల్లో టెన్షన్



## భారత్- ఈయూ ట్రేడ్ డీల్..

# మమ్మల్ని నిరాశపరిచింది

**అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్**

వాషింగ్టన్: భారత్– ఐరోపా సమాఖ్యల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ డీల్ తమను తీవ్రంగా నిరాశపరిచిందని అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్ అన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లో ఇంకా యుద్ధం కొనసాగుతున్నప్పటికీ.. ఈయూ వాణిజ్య ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిందంటూ ఆయన మండిపడ్డారు. ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ బెసెంట్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'వాళ్లకు ఏది ఉత్తమమైందో వారు అది చేయాలి. కానీ యూరోపియన్లు నన్ను చాలా నిరాశ పరిచారు' అని అన్నారు. గతేడాది భారత దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తమలాగే భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు అప్పుడు ఈయూ విముఖత వ్యక్తం చేసిందన్నారు. సొంత వాణిజ్య ఒప్పందం కోసం ముందుకువెళ్లాలనే ఉద్దేశంతోనే .. వారు ఆ పని చేసేందుకు ఇష్టపడలేదన్నారు. ఐరోపా ఉక్రెయిన్ ప్రజల కంటే వాణిజ్య ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిందన్నారు.



## మేడారంలో భక్తులకు ధరల షాక్..

# ఆకాశాన్నంటిన రేట్లు..

# చెట్టు నీడకూ అద్దె వసూలు!

**మేడారం,తెలంగాణ దిశ :** తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రెండు తెలుగు రా(ష్టాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే, వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ధరల మోత తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జాతర పరిసరాల్లో నిత్యావసరాల నుంచి బస చేసే గదుల వరకు అన్ని ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## జగిత్యాల మున్సిపాలిటీని..

# భ్రష్టుపట్టిచ్చిండు

**- అవినీతికి కేంద్రంగా మార్చిన ఎమ్మెల్యే సంజయ్**

**- ఆయన కారణంగా 16 మంది కమిషనర్లు మారిండ్రు**

**- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఫైర్**

**జగిత్యాల,తెలంగాణ దిశ :** 'జగిత్యాల మున్సిపాలిటీని ఎమ్మెల్యే ఎం సంజయ్‌కుమార్ భ్రష్టుపట్టిచ్చిండు. అవినీతికి కేంద్రంగా మార్చిండు. ఏసీబీ దాడులు, విజిలెన్స్ విచారణనే ఇందుకు నిదర్శనం. ఉన్నది మాట్లాడితే ఉలిక్కిపడుతున్నడు' అని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఆరోపించారు. ఆయన జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మీడియాతో మాట్లాడారు. గత ఐదేండ్ల మున్సిపల్ పాలకవర్గ పదవీ కాలంలో 16 మంది కమిషనర్లు మారిన సందర్భాలు దేశంలోనే ఎక్కడా చూడలేదని అన్నారు. ఎనిమిది మంది ఉద్యోగులు జైలుపాలు కావడం ఎమ్మెల్యే పుణ్యమేనని దుయ్యబట్టారు.

ఆయన వేధింపులు తట్టుకోలేకనే మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా చేశారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని పెట్రోల్ బంక్ అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోర్టు చెప్పినా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో ఎల్ఎల్ గార్డెన్ రోడ్డు నిజామాబాద్ రోడ్డుకు ప్రత్యామ్నాయం అవుతుందని వెంటనే విస్తరించాలని ఏండ్లుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని, పైగా తానే ఆ రోడ్డును అడ్డుకుంటున్నట్టు ఆరోపణలు చేశారని మండిపడ్డారు.

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాలని ప్రభుత్వానికి నివేదిస్తే, కాంగ్రెస్‌కు ఎకడ మంచిపేరు వస్తుందోనని తొక్కిపెట్టిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. జగిత్యాలలో ఇంటిగ్రేటెడ్ మారెట్ ప్రారంభించి రెండేండ్లు గడుస్తున్నదని, కాంట్రాక్టర్లకు బిల్లు రాకపోవడంతో వారు గోడౌన్‌గా ఉపయోగించుకుంటున్నట్టు తెలిపారు.



## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఆ మాట చెప్పి

# బ్లాక్‌మెయిల్ చేయవద్దు

**- దానం నాగేందర్ అంశం స్పీకర్ పరిధిలో ఉందన్న మధుయాష్కీ**

**- సీఎం, మంత్రులు కలిసికట్టుగా పని చేస్తున్నారని స్పష్టీకరణ**

**- జీవన్ రెడ్డి పార్టీ మారాలనుకుంటే ఎప్పుడో మారేవారని వ్యాఖ్య**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలు అభివృద్ధి కోసమే అంటూ బ్లాక్‌మెయిల్ చేయకుంటే మంచిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ హితవు పలికారు. దానం నాగేందర్ అంశం స్పీకర్ పరిధిలో ఉందని అన్నారు. కొంతమంది పోలీసు అధికారులు ప్రజా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో పోలీసులు కార్యకర్తల్లా పని చేశారని ఆరోపించారు. ఇప్పుడు కూడా కొందరు పోలీసులు అధికార దుర్వి నియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారని, పోలీసు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని హితవు పలికారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రులు కలిసికట్టుగా పని చేస్తున్నారని మధుయాష్కీ అన్నారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఉప ముఖ్యమంత్రి, మంత్రులు సమావేశమయ్యారనేది అబద్ధపు ప్రచారం అన్నారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌ల అంశంపై కూడా మధుయాష్కీ స్పందించారు. జీవన్ రెడ్డి పార్టీ మారాలనుకుంటే ఎప్పుడో మారేవారని అన్నారు. అలాంటి సీనియర్ నాయకులు పదవుల కోసం కాదని, పార్టీ కోసం పని చేస్తారని వ్యాఖ్యాని ంచారు. సింగరేణిలో అక్రమాలు జరిగాయన్న బీఆర్ఎస్ ఆరోపణలపై మధుయాష్కీ స్పందిస్తూ, అసలు బొగ్గే తవ్వలేదు అవినీతి ఎక్కడ జరుగుతుందని అన్నారు.

# కొలంబియాలో కుప్పకూలిన విమానం..15 మంది మృతి



కొలంబియాలో టేకాఫ్ అయిన కొద్ది నిముషాల్లోనే విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదలంలో ఆ దేశ శాసనసభ్యుడు డియోజీ నెస్ క్వింటరోతో సహా 15 మంది మృతి చెందారు. ఇందులో ఇద్దరు విమాన సిబ్బంది కూడా ఉన్నారు. కుకుటలోని ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన 9 నిముషాల్లోనే కాంటాక్ట్ కట్ అయ్యి ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. వెనిజులా సరిహద్దులలోని ఓ మారుమూల ప్రాంతంలో ఈ విమానం కూలిపోయిందని, రెస్క్యూ టీమ్ చేరుకునేలోపే అంతా కాలి బూడిదయ్యారని పేర్కొన్నారు. అయితే ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు.

# బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలతో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కీలక ఒప్పందాలు




**కుత్బుల్లాపూర్, జనవరి 29, (తెలంగాణ దిశ) :**బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బివిఆర్ఐటి) శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ తో కలిసి నాణ్యమైన విద్యా అవకాశాల కోసం ఎంఓయు ఒప్పందాలను గురువారం కుదుర్చుకున్నారు. ఈ విషయాన్ని బాచుపల్లి బివిఆర్ఐటి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపింది. యువ ఇంజనీర్లను ప్రోత్సహిస్తూ అనుభవ ఆధారిత ఇంజనీరింగ్ విద్యకు మరింత బలం చేకూర్చే దిశగా భాజ సే ఇండియా 2026 భౌతిక రౌండ్ నిర్వహణ కోసం ఇరు సంస్థలు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి ఈ ప్రతిష్టాత్మక పోటీని హైదరాబాద్ సమీపంలోని నర్సాపూర్ లో ఉన్న బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీలో ఫిబ్రవరి 25న నుండి మార్చి ఒకటి వరకు నిర్వహిస్తామని బివిఆర్ఐటి తన ప్రకటనలో పేర్కొంది. బజాజ్ స్టూడెంట్ సిరీస్ లో అత్యంత పురాతనమైన మరియుప్రాముఖ్యత కలిగిన పోటీగా గుర్తింపు పొందిన ఎం బాజా భారత దేశంలో విద్యార్థుల కోసం నిర్వహించబడే ఆఫ్ రోడ్డు ఇంజనీరింగ్ పోటీలలో అగ్రస్థానంలో ఉన్నట్లు సంస్థ తెలిపింది. ఈ సహకారం ద్వారా నవోత్తమ ఆవిష్కరణలు, ప్రయోగిత విద్య, స్థిరత్వం, వైవిధ్యం, పరిశ్రమ విద్యాసంస్థల మధ్య బలమైన అనుసంధానాన్ని పెంపొందిస్తుందని పరిశ్రమకు సిద్ధమైన ఇంజనీర్లను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇరు సంస్థలు ముందుకు సాగుతాయని నిర్వాహకులు తెలిపారు. 2026 ఎడిషన్ సందర్భంగా బివిఆర్ఐటి దేశవ్యాప్తంగా వచ్చిన ఇంజనీరింగ్ జట్లతో ఉత్సాహభరితమైన ఇంజనీరింగ్ కేంద్రంగా మారందని తెలిపారు. డైనమిక్ మరియు స్టాటిక్ ఈవెంట్లలో పాల్గొనే విద్యార్థులు అన్ని భూభాగాలలో ప్రయాణించే వాహనాల (ఎటివిఎస్) రూపకల్పన, తయారీ నైపుణ్యాలను ప్రదర్శించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బివిఆర్ఐటి హైదరాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎన్ సునీత స్వాగత ప్రసంగం చేశారు. హాండ్స్ ఆన్ లర్నింగ్ ఆన్ లర్నింగ్, ఆవిష్కరణల ఆధారిత విద్య మరియు పరిశ్రమలతో సహకారమే తమ విద్య తత్వమని యంభాజా సే ఇండియా 2026 విజయవంతంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, బడ్జెట్ ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బాలరాజ్ సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు. నర్సాపూర్ బివిఆర్ఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే తదితరులు తమ ప్రసంగంలో విద్యార్థులకు భవిష్యత్తులో జరగనున్న ఉపయోగం గురించి వివరించారు. కార్యక్రమంలో బివిఆర్ఐటి, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**కుత్బుల్లాపూర్, జనవరి 29, (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ న్యూ వివేకానందనగర్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ప్రవేట్ హాస్పిటల్ వైద్యుల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యమని అన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడ˘తాయన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బి. ఆంజనేయులు, వినోద్ జాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణను తప్పనిసరిగా అమలు చేయాలి





**నాగారం, జనవరి 29, (తెలంగాణ దిశ) :**స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణను తప్పనిసరిగా అమలు చేయాలని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి ఆదేశించారు. గురువారం ఘట్‌కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి తో కలిసి సర్కిల్ పరిధిలోని నాగారం ప్రాథమిక డంపింగ్ యార్డుల సేకరణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక సేకరణ పాయింట్ల పనితీరును పరిశీలించి, ద్వితీయ సేకరణ (సెకండరీ పాయింట్లు) అంశంపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. డోర్ టు డోర్ స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణను తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడా కూడా జీవీపీ పాయింట్లు ఉండకుండా పూర్తిగా తొలగించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే ఘట్‌కేసర్ సర్కిల్ నాగారంలోని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏబీసీ) కేంద్రాన్ని కూడా సందర్శించి, అక్కడ అందుబాటులో ఉన్న వనరులను పునర్వినియోగం చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నగర పారిశుధ్య ప్రమాణాలు మెరుగు పడేలా ప్రతి స్థాయి లో సిబ్బంది సమన్వయంతో పనిచేసి, స్వచ్ఛత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని టి. వినయ్ కృష్ణరెడ్డి సూచించారు.

# ఘనంగా శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ బ్రహ్మోత్సవాలు

**కుత్బుల్లాపూర్, జనవరి 29, (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్ లోని శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, దేవుడి దీవెనలతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

### - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 29, (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి గురువారం జలమండలి అశోక్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ లైన్ పనులతో పాటు అవుట్ లైన్లకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీనిపై ఎండీ సానుకూలంగా స్పందిస్తూ, రానున్న రోజుల్లో సమస్యలను



త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పద్మారావు, మనోజ్ రెడ్డి, శరత్ చంద్ర, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.13 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు








**శేరిలింగంపల్లి, జనవరి 29 (తెలంగాణ దిశ) :**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు రూ. 13 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ గురువారం శంకుస్థాపనలు చేశారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో రూ.6.58 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపనలు చేశారు. అదే విధంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రూ. 4.72 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గచ్చిబౌలిలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చేపట్టిన పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా పనుల అమలులో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండవ రోజు మూడు మున్సిపాలిటీలలో 185 నామినేషన్లు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ దిశ):** జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో 68 వార్డులకు గాను రెండవ రోజు గురువారం 181 మంది అభ్యర్థులు 185 నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా అధికారులు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డులకు గాను 65 మంది అభ్యర్థులు 68 నామినేషన్లను దాఖలు చేశారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు 75 మంది అభ్యర్థులు 75 నామినేషన్లను దాఖలు చేశారు. దీంతోపాటు మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు గాను 41 మంది అభ్యర్థులు 42 నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో పార్టీల వారీగా అలియాబాద్ మున్సిపాలిటీలో బీఎస్పీ నుంచి ఒకటి, బిజెపి నుంచి 16, కాంగ్రెస్ నుంచి 19, బిఆర్ఎస్ నుంచి 19, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలనుంచి పది మంది, స్వతంత్ర అభ్యర్థులు 3 మంది మొత్తం 68 నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగా ఎల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో బిజెపి 17, కాంగ్రెస్ 26, బిఆర్ఎస్ 17, గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల నుంచి ఒకటి, స్వతంత్ర అభ్యర్థులు 18 మందితో కలిపి మొత్తం 79 నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు గాను 41 మంది అభ్యర్థులు 42 నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో బిజెపి ఏడు, కాంగ్రెస్ ఇరవై, బిఆర్ఎస్ 22, స్వతంత్రులు ఇద్దరితో కలిపి 51 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. గత రెండు రోజుల్లో అలియాబాద్ లో 68, ఎల్లంపేటలో 79, మూడు చింతలపల్లిలో 51 నామినేషన్లు దాఖలయ్యాయి.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బస్తీ బాట



**మల్లాపూర్, జనవరి 29, (తెలంగాణ దిశ) :**బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కెఎల్ రెడ్డి నగర్, ఓల్డ్ మల్లాపూర్, ఎస్ వి నగర్ కాలనీ, ఎస్ వి నగర్ కాలనీ ఫేజ్--3 కాలనీలలో ఆయా కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా మల్లాపూర్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఏఈ సూరజ్ తో కలిసి స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆయా ప్రాంతాలలో రోడ్ల సమస్యలు, ఓపెన్ జిమ్స్ ఏర్పాటు, బాక్స్ డ్రెయిన్ పనుల పురోగతి అంశాలపై చర్చించారు. ప్రజల మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు నెమలి అనిల్ సూచించారు. డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని నెమలి అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు నెమలి రవి కుమార్, కెఎల్ రెడ్డి నగర్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఫేజ్ 3 పైళ్ల శ్రీనివాస్, మల్లాపూర్ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,వర్క్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి, సీనియర్ నాయకులు మక్తాల బాల్‌రాజ్ గౌడ్, దంతూరి రాజు, ఉండం శ్రీనివాస్, కోయలకొండ రాజేష్, మొయిన్ భాయ్, లక్ష్మీపతి, సురేష్ గౌడ్, మహేష్, అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# స్రవంతి తప్పటడుగులు..!

నెల్లూరు, : పార్టీలు మారే రాజకీయ నేతలకు విలువ ఉండదు. అందులో ముఖ్యంగా ఒక స్థాయి నేతలకు పార్టీ మారితే అస్సలు పట్టించుకోరు. నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతి కూడా ఇదే కోవలోకి వస్తారు. నెల్లూరుకార్పొరేషన్ లో జరిగిన ఎన్నికల్లో అన్ని డివిజన్లను వైసీపీ నాడు గెలుచుకుంది. సామాజికవర్గం కోణంలో పొట్లూరి స్రవంతిని నాడు జగన్ మేయర్ గా ఎంపిక చేశారు.

నాడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరు లుగా ఉండే మేయర్ స్రవంతి, ఆమెభర్తకు ఆ పదవి లభించింది. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వారిద్దరూ కోటంరెడ్డి వెంట టీడీపీకి అనుకూలంగా మారారు. టీడీపీలో చేరారు. కానీ తర్వాత మొన్నటి శాసనసభ ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి వ్యతిరేకంగా ఆదాల ప్రభాకర్ రెడ్డికి అనుకూలంగా ప్రచారం చేశారు.కానీ బ్యాడ్ లక్.. వైసీపీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుందని భావిస్తే కూటమి ప్రభుత్వం కొలువు దీరింది. అయితే తాను గిరిజన మహిళ కావడంతో తన పదవికి ఎసరు ఉండదని నమ్మినట్లుంది. వైసీపీ అధికారంకోల్పోయిన వెంటనే తిరిగి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అంటే.. టీడీపీ చెంతకు చేరడానికి మొగ్గు చూపారు. కానీ కోటంరెడ్డి దగ్గరకు చేరనివ్వలేదు. దీంతోమేయర్ కొంత న్యూట్రల్ గానే ఉన్నారు. ఇప్పుడు మేయర్ రాజీనా మా చేయాల్సి వచ్చిందంటే కారణం.. ఇటు టీడీపీ నేత కోటంరెడ్డి వద్ద నమ్మకాన్ని కోల్పోవడం... అటు వైసీపీ కార్పొరేటర్ల నుంచి కూడా సరైన మద్దతు లభించకపోవడమేనన్నది తెలుసుకోవాలి.

# సంపాదకీయం

## పర్యావరణ ప్రమాణాలు గాలికి..!

రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదు. పైగా, ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చాలన్న ప్రభుత్వ తాపత్రయానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. తమ ఆధీనంలోని పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడెందుకు ససేమిరా ఇవ్వమంటున్నారు? అన్న ప్రశ్నకు ప్రభుత్వాల దగ్గర జవాబులు లేవు. కానీ భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తిదారులకు అనేక చేదు అనుభవాలున్నాయి. నేర్చుకున్న జీవిత పాఠాలున్నాయి. గూడు కట్టుకున్న బాధలున్నాయి. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాలను నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియజేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని సక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు ఏక కంఠంతో చెప్పినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దెబ్బ తీసి ప్రైవేటీకరించేందుకు, స్థానికుల ఉపాధిపై ఊసెత్తని ఆర్సెలార్ మిట్టల్‌ను ప్రోత్సహించే ప్రభుత్వ కుట్రలను అర్థంచేసుకున్న ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. పోలీసులను చూపి వెనక్కు తగ్గేలా చేయాలని ప్రభుత్వం చూస్తే, ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు, ప్రజలు భావించారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ మండలంలో గంగవరం పోర్టు ఆవరణలో అదానీకి చెందిన అంబూజా సిమెంట్ గ్రైండింగ్ పరిశ్రమ ఏర్పాటుకు పెట్టిన ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేసినట్లు అధికార యంత్రాంగం ప్రకటన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సొంత నియోజకవర్గం గాజువాక పరిధిలోని పెదగంట్యాడ ప్రాంతంలో ప్రజలు తిరగబడ్డారు. అదానీ కొమ్ముగాసే ప్రభుత్వ ఆటలు ఇక్కడ సాగనివ్వబోమని సిపిఎం, వామపక్షాలు ప్రజల పక్షాన నిలబడ్డాయి. అదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధిపతులకు లాభాలు సమకూర్చడంపైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ముందుకు తెచ్చి ప్రజలకు కనీస భద్రత లేకుండా చేసింది మోడీ, చంద్రబాబు డబుల్ ఇంజన్ సర్కారు. కార్పొరేట్లు, పెట్టుబడిదారులు చట్టబద్ధ నియంత్రణలను పాటించాల్సిన అవసరం లేకుండా చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో అత్యంత ప్రమాదకరమైన ఫ్యాక్టరీల జాబితాలో 386 పరిశ్రమలున్నట్లు 2023లో అధికార యంత్రాంగం గుర్తించింది. గత ఐదేళ్లలో 110 పరిశ్రమలకు నోటీసులు జారీ చేశారు. విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్.టి.పి.సి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నాయి. ఘన వ్యర్థాలను ఆరుబయట విడిచిపెట్టిన ఫార్మా సిటీ డెవలపర్ ర్యాంకీ యాజమాన్యానికి కాలుష్య నియంత్రణ అధికారులు నోటీసులు జారీ చేసినా చర్యలేమీ తీసుకోలేదు. ముత్యాలమ్మపాలెం ఉప్పుటేరు కాలుష్యమయమైంది. అచ్యుతాపురం సెజ్ లోని సిఇటిపి వ్యర్థాలను శుద్ధి చేయకుండా పూడిమడక వాగులోకి వదిలేయడంతో చేపలు చనిపోయి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విచారణలో వ్యర్థాలను శుద్ధి చేయడంలేదని తేలడంతో నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసినప్పుడు స్పందించినా తర్వాత మామూలే. తిరిగి ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారు.

## జిల్లాలో మూడు మున్సిపాలిటీలలో

# కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### కౌన్సిలర్ స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యం సాధిస్తాం: తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ దిశ):** మేడ్చల్ జిల్లాలోని మూడు చింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట మున్సిపాలిటీలను హస్తగతం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన తెలంగాణ దిశతో మాట్లాడుతూ ఈ మూడు మున్సిపాలిటీల్లో ఉన్న మొత్తం 68 కౌన్సిలర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి అధికారాన్ని చేపడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు సంపూర్ణ సంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, యువతకు ఉద్యోగ కల్పన చర్యలు ప్రజల జీవన విధానంలో గణనీయమైన మార్పును తీసుకువచ్చాయని ఆయన వివరించారు. ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తరించడం, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను బలోపేతం చేయడం, గృహ నిర్మాణ పథకాల అమలుతో ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందని అన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పట్టణాల్లో తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు సంవత్సరాలుగా అలాగే ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి, ఆ తర్వాత ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిపాలిటీల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, పార్కులు, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తే పట్టణాలను ఆదర్శ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తుండటంతో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని చెప్పారు.

**ప్రజా ప్రభుత్వ పని తీరుతో ప్రజల్లో విశ్వాసం: వజ్రేష్ యాదవ్**

గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీల అభివృద్ధి పూర్తిగా స్థంభించి పోయిందని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి ప్రాథమిక సదుపాయాలపై దృష్టి పెట్టకుండా అప్పటి పాలకులు కేవలం కమిషన్లు, కాంట్రాక్టులకే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిందని వజ్రేష్ యాదవ్ అన్నారు. మహిళలు, రైతులు, యువత, పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని, అందుకే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడుతున్నారని పేర్కొన్నారు.

విపక్ష పార్టీలు ఇప్పుడు తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని, కానీ ప్రజలు నిజాన్ని గుర్తించి కాంగ్రెస్‌కే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థలకే కాకుండా రాష్ట్ర రాజకీయాలకు కూడా దిశానిర్దేశం చేస్తాయని వ్యాఖ్యానించారు.


## జిల్లాలో 16 నామినేషన్లు

# లెక్క గల్లంతు..




### అధికారుల లెక్కలు తప్పుల తడకలు

### పట్టించుకోని సమాచార పౌర సంబంధాల అధికారిని



Collector & District Election Authority
Medchal- Malkajgiri District

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ దిశ) :** జిల్లాలో జరగనున్న మూడు మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా అధికారులు నామినేషన్ల వివరాలను తప్పుల తడకగా చూపిస్తున్నారు. తొలి రోజు బుధవారం 29 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా కలెక్టర్ పేరున స్పష్టమైన పట్టికను విడుదల చేశారు. రెండవ రోజు గురువారం 185 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా కలెక్టర్ పేరున మరో జాబితాను విడుదల చేశారు. రెండు రోజులకు కలిపి మొత్తం నామినేషన్లు 214 కాగా, గురువారం విడుదల చేసిన జాబితాలో రెండు రోజులకు కలిపి 198 నామినేషన్లు దాఖాలైనట్లు స్పష్టం చేశారు. కేవలం రెండు రోజుల నామినేషన్లలో 16 నామినేషన్ల లెక్క దొరకడం లేదు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కనీస స్పష్టత లేకుండా అధికారులు జారీ చేసిన పట్టికను పత్రికలకు విడుదల చేయడం నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తుంది. మూడు మున్సిపాలిటీల నామినేషన్ల వివరాలను తెలియజేసేందుకు అధికారులు మధ్య సమన్వయం కొరవడినట్లు స్పష్టమవుతుంది. కేవలం 68 వార్డులకు ఎన్నికలు జరుగుతుంటే ఇలాంటి పొరపాట్లకు తావివ్వడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తుంది. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిని సైతం అధికారులు ఇచ్చిన పట్టికలను పత్రికలకు విడుదల చేయడం తప్ప అందులో లోపాలను గమనించకపోవడం ఆమె నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు జారీ చేసే పత్రిక ప్రకటనలు, సమావేశాల వివరాలను తప్పుల తడకలుగా పత్రికలకు జారీ చేయడం ఆమెకు పరిపాటిగా మారింది. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పని తీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జారీ చేసే సమాచారంలో విశ్వాసనీయత లోపిస్తే ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని సీనియర్ పాత్రికేయులు అభిప్రాయపడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఇలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.



## ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ

# మన్నె సుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు







**కుషాయిగూడ, జనవరి 29, (తెలంగాణ దిశ) :** ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ మన్నె సుబ్రహ్మణ్యం 57వ జయంతి వేడుకలను గురువారం పారిశ్రామిక ప్రాంతంలోని క్యాంటీన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు మన్నె సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. శ్రీ నందమూరి తారక రామారావు బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలోని పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం మన్నె సుబ్రహ్మణ్యం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కుటుంబ సభ్యులు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, చర్లపల్లి ఐల చైర్మన్ డిఎస్ రెడ్డి సిఐఏ చైర్మన్ గోవింద్ రెడ్డి, మాజీ చైర్మన్ రోషిరెడ్డి, మన్నె సుబ్రమణ్యం మిత్ర మండలి సభ్యులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనిరెడ్డి, టిజికే మూర్తి, కందాడిహనుమంత రెడ్డి, పాపారావు,వాసు, దొంతం చంద్రశేఖర్, ఎన్ వి. సత్యనారాయణ, నాగ మురళి, నాగభైరవ సాంబశివరావు, తారక్ లతోపాటు కుటుంబ సభ్యులు మన్నె నాగ మల్లేశ్వరి, నాగ పనీంద్ర, ప్రగతి, రతన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నీరుకొండ సతీష్ బాబు, గడ్డమీది రాములు యాదవ్, ఎం. శివానంద్ లతోపాటు పలువురు పారిశ్రామికవేత్తలు, స్నేహితులు పాల్గొని మన్నె సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.





## కాలుష్యం కట్టడికి చైనా చిట్కా!

### బీజింగ్ తరహాలో ఢిల్లీ కాలుష్య నియంత్రణకు సూచనలు

న్యూఢిల్లీ,: దేశ రాజధాని ఢిల్లీని వాయుకాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. మరోవైపు ప్రపంచానికే పొగమంచు రాజధానిగా పేరుపొందిన చైనా రాజధాని బీజింగ్ గడచిన దశాబ్ద కాలంలో వాయు నాణ్యతను గణనీయ స్థాయిలో మెరుగుపరుచుకుంది. గడచిన వారం రోజులుగా ఢిల్లీలో వాయు నాణ్యత దారుణంగా పడిపోయిన నేపథ్యంలో ఈ గండం నుంచి గట్టెక్కడానికి చైనీస్ ఎంబసీ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న దరిమిలా ఉత్పన్నమయ్యే వాయు కాలుష్యంపైన ఎలా పోరాడాలో భారత్, చైనాకు తెలుసునని చైనీస్ ఎంబసీ అధికార ప్రతినిధి యూ జింగ్ తన పోస్టులో పేర్కొన్నారు. స్వఛమైన గాలి రాత్రికి రాత్రే రాదని, కాని దాన్ని సాధించగలమని ఆమె తెలిపారు. డిసెంబర్ 15న ఢిల్లీలో వాయు ప్రమాణ సూచి(ఏక్యూ) 447 ఉండగా బీజింగ్‌లో 67 పాయింట్లు ఉంది. ఈ రెండు స్క్రీన్‌షాట్లను ఆమె తన పోస్టులో షేర్ చేశారు. పాత వాహనాలకు పాతరేసి..: మొదటి దశలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు బీజింగ్ తీసుకున్న చర్యలను ఆమె వివరిస్తూ ఎక్కువ కాలుష్యాన్ని వెదజల్లే పాత వాహనాలను తొలగించి యూరో 6 నిబంధనలను కఠినంగా అమలు చేసినట్లు ఆమె చెప్పారు. లైసెన్స్–ప్లేట్ లాటరీలు, బేసి, సరి సంఖ్య తేదీల్లో వాహనాలపై ఆంక్షలు, మెట్రో, ప్రజారవాణా వ్యవస్థలో భారీ పెట్టుబడులు పెట్టడం, విద్యుత్తు బస్సులు, వాహనాల వినియోగాన్ని పెద్ద ఎత్తున తీసుకురావడం వంటి చర్యలను ఆమె సూచించారు. భారీ పరిశ్రమలను తరలించి..: రెండవ దశలో పారిశ్రామిక పునర్వ్య వస్థీకరణపై ద ృష్టి సారించాలని ఆమె తెలిపారు. బీజింగ్‌లో 3,000కు పైగా భారీ పరిశ్రమల మూసివేత లేక వేరే ప్రాంతాలకు తరలింపు జరిగినట్లు చెప్పారు.

## సైబరాబాద్ పోలీసుల పటిష్ఠ పోలిసింగ్.. నేరాలకు కళ్లెం





**శేరిలింగంపల్లి, జనవరి 29, (తెలంగాణ దిశ) :** సైబరాబాద్ పోలీసుల పటిష్ఠ పోలిసింగ్, నిరంతర నిఘా కారణంగా చైన్ స్నాచింగ్‌లు, ద్విచక్ర వాహనాల దొంగతనాలు, ఆలయాల్లో చోరీలు వంటి నేరాలు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది గణనీయంగా తగ్గాయని సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి తెలిపారు. సైబరాబాద్ పరిధిలో వాహనాల అపహరణ జరిగిన వెంటనే కేసులు నమోదు చేసి, సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ పాత నేరస్తులపై నిఘా ఉంచి వారి కదలి కలను గుర్తించి వెంటనే అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు వెళ్లి అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను చాకచక్యంగా అరెస్ట్ చేస్తున్నామన్నారు.

**మచ్చుకు కొన్ని కేసులు:**

కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌లో అరెస్ట్ చేశారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేజీల వెండి దొంగిలించిన అంతర్రాష్ట్ర ముఠాను రాజస్థాన్‌లో అదుపులోకి తీసుకుని, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన ఢిల్లీకి చెందిన ముఠాను నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో అరెస్ట్ చేశారు. అలాగే చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఖజానా జ్యువెలరీస్ దోపిడీ కేసులో పూణే (మహారాష్ట్ర), ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, బీహార్ తదితర రాష్ట్రాల్లో గాలించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. జీడిమెట్లలో జరిగిన ఏటీఎం దొంగతనానికి సంబంధించిన అంతర్రాష్ట్ర ముఠాను హర్యానాలోని మేవాడ్ ప్రాంతంలో అరెస్ట్ చేశారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఆలయంలో జరిగిన చోరీ కేసులోనూ అంతర్రాష్ట్ర ముఠాను అరెస్ట్ చేసి దేవాలయానికి చెందిన సొత్తును రికవరీ చేశారు. అంత ర్రాష్ట్ర దొంగలను ఎక్కడ దాక్కున్నా వారిని గుర్తించి అరెస్ట్ చేయడమే సైబరాబాద్ పోలీసుల పనితీరుకు నిదర్శనమని డీసీపీ ఇప్పటికే మీడియా కు తెలిపారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ధన, మాన, ఆస్తి రక్షణకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉ ంటూ పోలీసులకు సహకరించాలని, ఏవైనా అనుమానస్పద కదలికలు ఉంటే వెంటనే డయల్ 100, 112 లేదా స్థానిక పోలీ స్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు సూచించారు.



## అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి!



అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఏ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందాలన్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్–1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సింది పోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహి స్తామన్న భరోసా ఇవ్వడం లేదు.రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది.

నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉ పాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి.

## కామ్ గా కానిచ్చేస్తున్నారు..




కాకినాడ, : జనసేన ఒకరకంగా సైలెన్స్ గా ఉంది. క్యాడర్ నుంచి నేతల వరకూ అందరూ నోటికి తాళం వేసుకున్నట్లే కనిపిస్తుంది. ఎవరు ఏమను కున్నా ఇంతకు ముందు కనిపించిన జోష్ నేడు జనసేనలో కనిపించకపోవడం ప్రతి ఒక్కరూ పసిగట్టే ఉంటారు. ఎందుకంటే గత రెండేళ్ల నుంచి నామినేటెడ్ పదవుల విషయంలోనూ, నియోజకవర్గాల్లో తమను టీడీపీ నేతలు పట్టించుకోకపోవడం ఈ సైలెన్స్ కు ముఖ్యకారణమని చెప్పాలి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై ప్రత్యర్థులు చేసే విమర్శలకు కూడా ఎవరూ పెద్దగా స్పందించడం లేదు. గతంలో సోషల్ మీడియాలోనూ, వివిధ వేదికల ద్వారా పవన్ కల్యాణ్ పై ఈగవాలినా స్పందించే వారు నేడు పె దవి విప్పడానికి సిద్ధపడటం లేదు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ గమనించి ఉండవచ్చు. గమనించినా పట్టించుకోకపోయి ఉండవచ్చు. నిన్న కాక మొన్న కోనసీమ కొబ్బరి విషయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు సీరియస్ గా స్పందించినా దానిని ఖండించడానికి

మంత్రి నాదెండ్ల మనోహర్ మినహా మరొక నేత ముందుకు రాలేదు. అందులోనూ కోనసీమ నుంచి ఎవరూ ఖండించకపోవడం కూడా గమనించాల్సిన విషయం. ఇక సోషల్ మీడియాలోనూ పవన్ కు అనుకూలంగా పెద్దగా పోస్టులు కనిపించడం లేదు. గతంలో ఇరగబడి పోస్టులు పెట్టి తమ అభిమాన నేతపై మాట పడనివ్వకుండా

చేసిన వారు సయితం ఇప్పుడు చేతులు కట్టుకుని కూర్చుని ఉండటం డేంజర్ సిగ్నల్స్ అని చెప్పాలి. 2024 ఎన్నికలకు ముందు.. తర్వాత జనసేనలో పరిస్థితులు మారిపోయాయి. పవన్ కల్యాణ్ తో పాటు ఇద్దరు మంత్రులను పక్కన పెడితే దాదాపు పద్దెనిమిది మంది శాసనసభ్యులున్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. వారు కూడా నోరు మెదపడం లేదు. అలాగే కొందరు కరడు గట్టిన జనసేన క్యాడర్ గతంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా కనిపించేవారు. కానీ రెండేళ్ల నుంచి తమను పట్టించుకో కపోవడం, తమ గోడు వినేవారు పార్టీలో లేకపోవడంతో క్యాడర్ నుంచి లీడర్ల వరకూ ఒకరకమైన నైరాశ్యం అలుము కుంది.

## ప్రతికూలతను..అనుకూలంగా మార్చుకొని

శ్రీకాకుళం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుయువ రాజకీయ నాయకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీఇద్దరి విశ్వాసాన్ని పొందిన నేతగా ఆయనకు పేరుంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం ఉండటంతో పాటు పార్లమెంటులో ఏ అంశంపైనైనా ధైర్యంగా, స్పష్టంగా మాట్లాడగల నైపుణ్యం ఆయనకు ఉంది. ఈ లక్షణాలే ఆయనకు నలభై ఏళ్ల వయసు కూడా రాకముందే కేంద్రంలోని కీలకమైన శాఖ బాధ్యతలు అప్పగించే స్థాయికి తీసుకెళ్లాయి. అలా ఆయనకు పౌర విమానయాన శాఖ బాధ్యతలు లభించాయిఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన యువ నేతకు కేబినెట్ హోదా రావడంతో, ఇంత పెద్ద బాధ్యతను ఆయన సమర్థంగా నిర్వర్తించగలరా అన్న సందేహాలు మొదట్లో కొందరిలో కనిపించాయి. కానీ నెమ్మదిగా తన పనితీరుతో ఆ అనుమానాలను తగ్గిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది జూన్ నెలలో ఆయనకు పెద్ద సవాల్ ఎదురైంది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సమీపంలో ఎయిర్ ఇండియా ( విమానం ప్రమాదానికి గురై సుమారు 250 మంది ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో సంస్థ నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. అప్పట్లో విమానయాన రంగంపై ప్రభుత్వ పర్యవేక్షణ మరింత బలంగా ఉండాలన్న విమర్శలు వినిపించాయి.ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపిస్తామని కేంద్ర మంత్రి హోదాలో రామ్మోహన్ నాయుడు స్పష్టంగా ప్రకటించారు. ఆ ఘటనపై రూమర్స్ తగ్గకముందే మరో పెద్ద సమస్య తలెత్తింది. ఇండిగో సంస్థకు సంబంధించిన వివాదాలు ఒక్కసారిగా జాతీయస్థాయిలో చర్చకు వచ్చాయి. కాకుండా జాతీయ మీడియా కూడా ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో ఒకవైపు సభలో సమాధానాలు ఇవ్వడం, మరోవైపు మీడియాను ఎదుర్కోవడం, అదే సమయంలో సంబంధిత శాఖాపరమైన చర్యలు చేపట్టడం వల్ల ఆయన తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు.రామ్మోహన్ నాయుడు రాజకీయంగా ఇబ్బందుల్లో పడ్డారని, ఆయన పదవికే ముప్పు ఉందన్న ప్రచారం కూడా జరిగింది. అయితే ఈ దశలోనే ఆయన తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు.

## మారనున్న.. బెల్లంపల్లి



ఆదిలాబాద్, :ఎట్టకేలకు బెల్లంపల్లి కార్మిక క్షేత్రానికి మహర్దశ ఆవరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలకు ప్రకటించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల మంజూరులో బెల్లంపల్లికి చోటు కల్పి ంచారు. దీంతో ఈ ప్రాంత వాసుల్లో సంతో షం వెల్లివెరుస్తోంది. పారిశ్రామిక ప్రాంతం గా పేరుగాంచి భూగర్భ గనుల వెనుకడుగుతో బెల్లంపల్లి ఉనికినీ కోల్పోతుంది. ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరుతో బెల్లంపల్లికి పూర్వ వైభవం రానుంది. నూతనంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల నియో జక వర్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. రూ. 200 కోట్లతో ఒక్కో పాఠశాల 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యున్నతమైన ప్రమాణాల తో భవనాలు ఏర్పాటు చేయనున్నారు.నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల విద్యా బోధన లభిస్తుంది. భవిష్యత్తులో కేజీ నుంచి పీజీ వరకు ఈ ప్రాంతం పిల్లలకు అత్యున్నతమైన విద్య అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో ప్రత్యేక చొర వను కనపరిచినట్లు తెలుస్తుంది. సీఎం రేవం త్‌రెడ్డిని ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు విషయంలో తగిన శ్రద్ధ వహించి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. బెల్లంపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల మాత్రమే ఉన్నత విద్యా అవ కాశాలకు ఏకైక మార్గంగా ఉంది. ఎంతోకా లంగా ఈ ప్రాంత ప్రజలు తమ పిల్లల ఉన్న త విద్య కోసం సుదూర ప్రాంతాలకు పంపిస్తున్నారు.లక్షల రూపాయలను కార్పొరేటు కళాశాలలకు ఫీజులు రూపంలో చెల్లిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అష్టకష్టాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో ఈ ప్రాంత విద్యార్థులు అందిపుచ్చుకోనున్నారు. ఇప్పటి వర కు బెల్లంపల్లి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ఏ ఎమ్మెల్యే, ప్రభుత్వాన్ని ఒప్పిం చి ఉన్నత విద్య కళాశాలను సాధించిన ఘనత లేదు.బెల్లం పల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సాధించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రికా ర్డును సొంతం చేసుకున్నారు. ఇదే కాకుండా బెల్లంపల్లిలో ఇంజనీరింగ్ కళాశాల కూడా తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఇంజనీరింగ్ కళాశాల ఒకటి అనే విషయం తెలిసిందే. ఇది ఇలా ఉంటే అత్యున్నతమైన విద్య ప్రమాణాలు గల స్కూల్‌ను సాధించడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనంద డోలికల్లో మునిగిపోతున్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుతో బెల్లంపల్లి జాతీయస్థాయిలో విద్య ప్రమాణాల సరసాన నిలువనుంది. ఏది ఏమైనా ఈ ప్రాంత ప్రజల ఊహకందని అత్యున్నతమైన విద్య ప్రమాణాలు గల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కల నెరవేరినట్టయింది. ఈ మేరకు అధికారగ ణం స్కూల్ నిర్మాణం కోసం 25 ఎకరాల స్థల సేకరణలో ఉన్నారు. స్థలం గుర్తింపు ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారని సమాచారం. ఆమోదయోగ్యమైతే త్వరలోనే ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ స్కూల్ ఏర్పాటులో తొలి ఘట్టం సుఖాంతమైనట్టే.

## హడ్కో నుంచి 5 వేల కోట్ల రుణం

హైదరాబాద్,: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులను వేగవంతం చేస్తోంది. ఇందుకోసం హడ్కో నుంచి ప్రభుత్వం రూ. 5 వేల కోట్ల రుణాన్ని సమీకరించింది. ఈ నిధులతో నిలిచిపోయిన పాత బిల్లులను త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. వచ్చే మార్చి 31 నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలకు గ్రీన్ చానెల్ ద్వారా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్లలోకి డబ్బులు నేరుగా వెళ్లనున్నాయి.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక వనరుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం హడ్కో నుండి రూ. 5 వేల కోట్ల భారీ రు ణాన్ని తీసుకుంది. ఈ నిధుల రాకతో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల బిల్లులను త్వరలోనే వారి వారి ఖాతాల్లో జమ చేసేందుకు హౌసింగ్ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. బేస్మెంట్, స్లాబ్ మరియు ఫినిషింగ్ వంటి వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ప్రతీ గ్రీన్ చానెల్ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు పంపిణీ చేయనుంది. నిధుల లభ్యత పెరగడంతో.. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి నిధులు విడుదల చేయాలని కలెక్టర్లు , ప్రాజెక్టు డైరెక్టర్లకు ఆదేశాలు



అందాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు.. అంటే మార్చి 31 నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.48 లక్షల ఇళ్ల పనులు కొన సాగుతుండగా..ఇప్పటికే 60 వేల ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయి. హౌసింగ్ సెక్రటరీ, కార్పొరేషన్ అధికారులు నిత్యం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వం ఈ పథకానికి బడ్జెట్‌లో రూ. 12 వేల కోట్లు కేటాయించింది.

# రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు



**అదిలాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో పత్తి కొనుగోళ్లకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించేందుకు మార్గం సుగమమైంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీసీఐ అధికారులు, రాష్ట్రంలోని కాటన్ మిల్లర్లతో సోమవారం నిర్వహించిన కీలక సమావేశంలో ఏకాభిప్రాయం కుదరడంతో ఈ ప్రతిష్టంభన వీడిం కొద్ది రోజులుగా మిల్లర్లు టెండరు నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో కొనుగోళ్ల ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో పత్తి క్వింటా రూ.5 వేలకు మించి ఎవరూ కొనటం లేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపో తున్నారు. గతేడాది రూ. 9 వేల వరకు పలికిన పత్తి ఈ ఏడాది రూ.5 వేలకే అడుగుతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొనుగోళ్లు ప్రారభించాలని ప్రభుత్వాన్ని వేడుకుం టున్నారు. ఈ మేరకు జరిగిన సమావేశంలో సీసీఐ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) లలిత్‌కుమార్ సింగ్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సంచాలకులు గోపి, లక్ష్మీబాయి, తెలంగాణ కాటన్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులు మంత్రి తుమ్మలతో జరిగిన భేటీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిల్లర్లు ముఖ్యంగా దూదిశాతం, స్లాట్ బుకింగ్, జాబ్‌వర్క్ టెండర్లలోని ఒ-1, ఒ-2 నిబంధనల గురించి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ సింగ్.. దేశవ్యాప్తంగా ఉన్న నిబంధన లను మార్చడం సాధ్యం కానప్పటికీ రాష్ట్ర మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం ఒ-1,ఒ-2 నిబంధనల్లో సడలింపులు ఇస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలవారీగా జాబ్‌వర్క్‌కు అవకాశాలు కల్పిస్తామని, మిల్లర్ల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ హామీతో మిల్లర్లు టెండర్లలో పాల్గొనడానికి అంగీకరించారు.చర్చలు ఫలించిన నేపథ్యంలో.. రాష్ట్రంలోని 341 మంది మిల్లర్లు జాబ్‌వర్క్‌కు సంబం ధించిన టెండర్లను దాఖలు చేయనున్నారు. బుధవారంతో టెండర్ల గడువు ముగియనుంది. ఆ వెంటనే సీసీఐ, మిల్లర్లతో ఒప్పందాలు కుదుర్చుకోనుంది. రైతులకు ఏమాత్రం ఇ బ్బంది కలగకుండా, వీలైనంత త్వరగా పత్తి కొనుగోళ్లు ప్రారం భించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. వాస్తవానికి ఈ నెల 21 నుంచి కొనుగోళ్లు చేపట్టాలని సీసీఐ భావించినప్పటికీ.. మిల్లర్లు మరో రెండు రోజుల గడువు కోరడంతో ఈ నెల నుండి రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీసీఐ అధికారులు సూత్రప్రాయంగా నిర్ణయిం చారు. దీంతో పంట దిగుబడిని విక్రయించడానికి ఎదురుచూస్తున్న వేలాది మంది రైతులకు ఊరట లభించింది.

# పెరాలసిస్ వారి కోసం ఆవిష్కరణ

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** టెక్నాలజీ సాయంతో పూర్తిగా శరీరం పక్షవాతానికి గురైన వారికి సహాయం అందించే పరికరాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొందించారు. ఈ నూతన ఆవిష్కరణ పక్షవాత రోగులకు స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ పరికరం సహాయంతో రోగులు తమ వీల్‌చైర్‌ను నియంత్రించడం, అర్జెంట్‌గా ఏదైనా అవసరం అయితే అభ్యర్థించడం, ఇంట్లోని విద్యుత్ పరికరాలను కూడా ఆపరేట్ చేయడం సాధ్యమవుతుంది.బయోమెడికల్ ఫైనల్ ఇయర్ ఇంజినీరింగ్ చదువుతున్న ఈ విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్ట్‌కు 'పక్షవాత రోగుల కోసం ఇంటిగ్రేటెడ్ సహాయక సాంకేతిక వ్యవస్థ అని పేరు పెట్టారు. ఈ ఆవిష్కరణ 'హాక్-ఎ-బోర్డ్ హ్యాకథాన్' ఫైనల్‌లో మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ పరికరం పని చేయడానికి ముఖ్యంగా మూడు టెక్నాలజీలను ఉపయోగించారు.

ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్ . వినియోగదారు ముఖ కదలికలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎనీ).. దీని ద్వారా ఇంటిలోని స్విచ్‌లు వంటి వాటిని నియంత్రించవచ్చు. బాహ్యంగా జత చేసిన స్క్రీన్.. ఆదేశాలను వీక్షించడానికి ఉపయోగపడుతుందిఈ బృందంలోని హారిక అనే విద్యార్థి మాట్లాడుతూ.. మెడ కింది భాగం నుండి కండరాల కదలికను కోల్పోయిన రోగులు కుటుంబ సభ్యులపై పూర్తిగా ఆధారపడటం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. అలాంటి వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతోనే ఈ ఉత్పత్తిని రూపొందించినట్లు, దీనిని ఏ వీల్‌చైర్‌కు లేదా బెడ్‌కు అయినా జత చేయవచ్చని వివరించారు. వినియోగదారు ముక్కు కొన స్థానాన్ని ట్రాక్ చేయడం ద్వారా వివిధ పనులు చేస్తుంది. వీల్‌చైర్‌కు జతచేసిన స్క్రీన్ ముందు వినియోగదారు ముఖాన్ని లేదా తలను కదిలించి.. ఒక నిర్ణీత స్థానంలో మూడు సెకన్ల పాటు ఆపితే.. యాక్షన్ ఎంపిక అవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ముందుగా నమోదు చేసుకున్న కొన్ని నంబర్‌లకు కాల్ చేసి సహాయం కోరడానికి కూడా ఇది అవకాశం ఇస్తుంది. దీనివల్ల ఇతరులపై ఆధారపడటం తగ్గుతుంది.ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన మరో విద్యార్థి వెంకట జైదీప్ దత్తా మాట్లాడుతూ..

ఈ వ్యవస్థను ప్రాథమిక శిక్షణతో కూడా ఆపరేట్ చేయవచ్చని.. ఇది అందుబాటులో, చౌకగా ఉంటుందని తెలిపారు. మార్కెట్లో ప్రస్తుతం ఉన్న ఖరీదైన ఉత్పత్తులకు ఇది తక్కువ ధరకే అంటే.. సుమారు రూ.8,000 నుండి రూ.10,000 మధ్య ఉంటుందన్నారు. ముఖ్యంగా.. మాట్లాడలేని వారికి కూడా ఈ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుంది. ఆహారం, నీరు కావాలని కోరడం లేదా రెస్ట్ రూమ్‌కి వెళ్ళడానికి సహాయం అడగడం వంటి ప్రాథమిక అవసరాలకు దీనిని వినియోగించుకోవచ్చు. ఈ వ్యవస్థ ఇంగ్లీషుతో పాటు తొమ్మిది భారతీయ భాషలలో సమాచార మార్పిడికి సపోర్ట్ చేస్తుందన్నారు.

# పీఓకేలో తిరుగుబాటు భారత్ కి ఆయుధమా..

పాక్ ఆక్రమిత కశ్మర్ లో ఇప్పుడు ప్రజా తిరుగుబాటు జరుగుతోంది. ప్రజలంతా పాక్ ప్రభుత్వంపై తిరుగబడుతున్నారు. అన్నీ స్తంభించిపోయాయి. ప్రజల్ని కట్టడి చేయడానికి పాకిస్తాన్ పెద్ద ఎత్తున సైన్యాన్ని పంపింది. వారు ఆందోళనలపై కాల్పులు జరిపి కొంత మంది చనిపోవడానికి కారణం అయ్యారు. ఇది అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇప్పుడు పీవోకేలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది.తిరుగుబాటుదారులు పాకిస్తాన్ ప్రభుత్వం వద్ద 30కిపైగా డిమాండ్లు పెట్టారు. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం చర్చలకు కమిటీని నియమించిది. ఆ డిమాండ్లను తీర్చేంత శక్తి పాక్ ప్రభుత్వం వద్ద లేదు. ఏదో విధంగా టైంపాస్ చేయాలని.. ఘర్షణలు చెలరేగకుండా.. తిరుగుబాటును ఆపేయాలని అనుకుంటోంది. అక్కడ జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనపై భారత్ స్పందించింది. వాటికి పాకిస్తాన్ ను బాధ్యత వహించేలా చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరుతోంది. ఇటీవల ఆఫ్ఘన్ శివార్లలో సొంత దేశ ప్రజలపై సైన్యంతో మిస్సైళ్ల దాడి చేయించింది పాకిస్తాన్. ముప్పై మందికిపైగా చనిపోయారు. వారంతా టెర్రరిస్టులని పాక్ చెప్పుకుంది.ఓ వైపు బలూచిస్తాన్, మరో ఆఫ్ఘన్ సరిహద్దు ప్రాంతాలు, మరో వైపు పీవోకే ఇలా.. అన్ని వైపుల నుంచి పాకిస్తాన్ సమస్యలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో భారత్ పాకిస్తాన్ కు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఆ దేశం మళ్లీ ఉగ్రవాద కార్యకలాపాలను పెంచుతోందని .. ఈ సారి కుట్రలు చేస్తే ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తోంది.పహల్గాం దాడితో ఉగ్రవాదులపై ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత, పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి చర్చ జరుగుతోంది. కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుంది. భారతదేశంలో పీవోకేలో చేరాలనే డిమాండ్లు పెరిగాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పీవోకే అనేది భారత్‌లోని భాగమే. త్వరలోనే పీఓకే భారతదేశంలో మళ్లీ చేరుతుందని చెప్పారు. పీవోకే యుద్ధం ద్వారా కాకుండా, చర్చల ద్వారా దేశానికి తిరిగి వస్తుందని అనుకోవాలా? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నందుకు దేశ ప్రజలకు ఇది బాధాకరమైన విషయంగా మిగిలిపోయింది. గిల్గిట్ బాల్టిస్తాన్ నుంచి హుంజా లోయ వరకు భారతదేశంలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాం అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌ను తిరిగి తీసుకురావడం అనేది ప్రభుత్వం ప్రకటన మాత్రమేనా లేదా నిజంగా పీఓకేను తిరిగి భారత్‌లో విలీనం సాధ్యమవుతుందా అనే విషయాలపై రాజ్‌నాథ్ సింగ్ ప్రకటన కొన్ని సమాధానాలను ఇచ్చింది. పీవోకే అంశాన్ని పదేపదే ప్రస్తావించడం అంటే పాకిస్తాన్‌పై చర్చలకు ఒత్తిడి పెంచడం. మరోవైపు భారత ప్రతినిధులు ప్రపంచంలోని పలుదేశాలకు వెళ్లి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని.. దాని ద్వారా ప్రపంచానికి కలుగుతున్న నష్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరిస్తూ పాక్ పై దౌత్యపరంగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. పీవోకేను తిరిగి తీసుకురావడానికి రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. మొదటి మార్గం చర్చలు జరపడం, రెండవ మార్గం సైన్యాన్ని రంగంలోకి దింపి యుద్ధం చేయడం.

# భారత్ నిర్ణయాలను శాసించలేం

**ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం**
**రష్యా చమురు కొనుగోళ్లే భారత్ ఆర్థికి వృద్ధికి కారణం కాదు**
**ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ వెల్లడి**

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలన ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు. ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం అని గ్రీర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది.

# కోనసీమలో కొబ్బరి చెట్లు ఏమౌతున్నాయి..



**కాకినాడ,తెలంగాణ దిశ :** కోనసీమ పేరు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది పచ్చని కొబ్బరి చెట్లు. రోడ్డు.. ఆ రోడ్డుకు ఇరువైపులా ఉండే కొబ్బరి చెట్లు.. వాటి మధ్యన ప్రయాణం.. మనసుకు ఓ ప్రశాంతత. కానీ కోనసీమలో ఇప్పుడు ఆ కొబ్బరి చెట్లు కనుమరుగువతున్నాయి. కన్నకొడుకులా పెంచుకున్న ఆ కొబ్బరి చెట్లు వాడిపోతున్నాయి.. ఆ తర్వాత కూలిపోతున్నాయి. దీంతో ఆ రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. అసలింతకీ.. కొబ్బరి చెట్లు ఎందుకు కూలుతున్నాయి? దానికి కారణం ఏంటి? అసలేం జరుగుతోంది? సముద్రపు నీరు చేరడంతో కుళ్లిపోతున్న కొబ్బరి చెట్లు.. కోనసీమలోని కొబ్బరి చెట్లు చనిపోతుండటంతో ఇప్పుడు ప్రత్యక్షంగా 10 గ్రామాలు.. పరోక్షంగా 20 గ్రాముల రైతులు నష్టపోతున్నారు. దీనికి కారణం శంకర గుప్తం డ్రైనేజీ. వైనతేయ నదీ పాయలో సముద్రం పోటు సమయంలో వచ్చిన నీరు శంకర గుప్తం డ్రైనేజీ ద్వారా చింతలపూడి గ్రామం వరకు వెనక్కి రావడంతో కొబ్బరి తోటలలో ఆ సముద్రపు నీరు నిలిచిపోతుంది. శంకరగుప్తం మేజర్ డ్రైనేజీ వైనతేయ నది లింక్ ఉంది. శంకరగుప్తం డ్రైయిన్‌కి ప్రధానంగా నాలుగు లింక్ డ్రైనేజీలు ఉన్నాయి. ఒకటి అంతర్వేది, రెండు వేప చెట్టు డ్రెయిన్, పోలవరం డ్రెయిన్, నాలుగు ముత్యాల పేట డ్రెయిన్. ఈ నాలుగు డ్రెయిన్‌ల నుంచి వచ్చే నీరు వల్ల గ్రామాలు దెబ్బతింటున్నాయి. దీనికి అధ్యయనం చేయడానికి హార్టికల్చర్, అగ్రికల్చర్, బి డబ్ల్యూ టి, స్కాలర్స్, ఫిలాసఫర్స్, సైంటిస్టులు వచ్చారు.. వచ్చారు చూసారు వెళ్లారు గాని ఎవ్వరు నివేదికలు ఇవ్వలేదంటున్నారు గ్రామస్తులు. ఌఔఉఅ రిగ్గుల వేస్ట్ ఆయిల్ సముద్రంలో కలుస్తోందని ఆరోపణలు.. ఌఔఉఅ రిగ్గులు గ్రామాల చుట్టుపక్కల ఎక్కువగా ఉండటంతో వాటి నుండి వచ్చే వేస్ట్ ఆయిల్ అంత సముద్రంలోకి విడిచి పెడుతున్నారని చెబుతున్నారు. సముద్రపు నీరు పూర్తిగా కలుషితమవుతుందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇకపై తాము ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని చెబుతున్నారు. కోనసీమ నుంచి ఆర్మీలో పని చేస్తూ దేశానికి సేవలందిస్తున్నారు రాజేష్. మరో ఏడాదిలో రిటైర్‌మెంట్ తీసుకుని స్వస్థలానికి వచ్చి తన కొబ్బరి తోట చూసుకుందామనుకునేది ఆయన ఆలోచన. కానీ ఇప్పుడు తన తోటకు వస్తే దుఃఖం వస్తుందంటున్నారు. నేల కూలిన కొబ్బరి చెట్లను చూసి గుండె బరువెక్కుతుందని ఆవేదన చెందుతున్నారు. కొబ్బరిపై ఆధారపడ్డ పరిశ్రమలు మూతపడ్డాయన్న రైతులు.. కోనసీమ కొబ్బరి రైతులు ఇలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని 2014 ఇప్పటివరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు అదే గ్రామానికి చెందిన దొరబాబు అనే వ్యక్తి. కొబ్బరికాయలు ఎక్స్‌పోర్ట్ చేయడం.. కొబ్బరి తాడును తయారు చేయడం.. ఇలా అనేక పరిశ్రమలు ఇప్పుడు ఈ ప్రాంతంలో మూతపడ్డాయంటున్నారు. ఆదాయం లేక చాలా మంది పూర్తిగా గ్రామాన్ని వదిలి వలస వెళ్లే పరిస్తితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆయన. రాజోలు నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ఌఔఉఅ రిగ్గులు ఉన్నాయి. వీటి నుంచి వచ్చిన వ్యర్థ ఆయిల్‌ని సముద్రంలోకి వదులుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం సముద్ర నీరు కూడా పూర్తిస్థాయిలో రంగు మారిపోయిందని.. విషపూరితంగా మారిపోయిందంటున్నారు. ఆ నీరే కొబ్బరి చెట్ల మధ్యలోకి రావడం వల్లే పూర్తిస్థాయిలో కుళ్ళిపోతున్నాయని చెబుతున్నారు. న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామన్న రైతులు కోనసీమ కొబ్బరి చెట్ల వినాశనానికి కారణమవుతున్న శంకరగుప్తం డ్రైయిన్‌కి సంబంధించి పూర్తిగా విశ్లేషణ చేపడితే.. ఇది మొత్తం 22 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. 1990లలోనే ఈ కాలువ నిర్మాణానికి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే 2014లో చేపట్టిన డ్రెడ్జింగ్ పనులు ఇప్పుడు తమకు శాపాలుగా మారాయి అంటున్నారు ఈ ప్రాంతవాసులు. 16 కిలోమీటర్లు డ్రెడ్జింగ్ చేయాల్సింది.. 8 కిలోమీటర్లు చేసి వదిలేశారని చెబుతున్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో చర్యలు చేపడితే సమస్య పరిష్కారమవుతుందని.. లేదంటే తాము ఇక పోరు బాట పడతామని చెబుతున్నారు.

# చేశాం... చెప్పుకోలేకపోయాం!

**కడప,తెలంగాణ దిశ :** మేం చేసింది చెప్పుకోలేకపోయాం. ప్రజలకు అన్నీ చేశాం కానీ? వాటిని ప్రచారం చేసుకోలేకపోయాం.. ఇటీవల జగన్మోహన్ రెడ్డిపార్టీ శ్రేణుల వద్ద వ్యక్తంచేసిన బాధ ఇది. అయితే ఆయన బాధకు కారణం కూటమి ప్రభుత్వంచర్యలు. ఒకవైపు అభివృద్ధి చేస్తోంది. మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎక్కడా ఆర్భాటం చేయడంలేదు.కానీ ప్రజల్లోకికూటమి ప్రభుత్వంపనులు వెళుతున్నా యి. ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. అలాగని వైసీపీ మాదిరిగా వాలంటీర్లు లేరు. ఐ ప్యాక్ లాంటి టీం కూడా లేదు. అయినా సరే కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి వెళ్తున్నాయి. దీనిని చూసి జగన్మోహన్ రెడ్డి తలలు పట్టుకుంటున్నారు. అయితే అప్పటికీ, ఇప్పటికీ ఆయన తేడా గుర్తించలేకపోవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోటు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వాలంటీర్లు ఉండేవారు. ప్రతి 50 కుటుంబాల బాధ్యతల ను చూసేవారు. వారే ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేసేవారు. చక్కటి చిరునవ్వుతో లబ్ధిదారులను పలకరించేవారు. అయితే ఆ పింఛన్ అందిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. అసలు ప్రజా ప్రతినిధులతో సంబంధం లేదని.. వాలంటీర్ల చొరవతోనే తమకు పింఛన్లు అందుతున్నాయని భావించేవారు లబ్ధిదారులు. అస్సలు పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు, మంత్రుల జోక్యం ఉండేది కాదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అలా కాదు. సీఎం చంద్రబాబు ప్రతినెలా ఒకటో తేదీన ఏదో ఒక జిల్లాకు వెళు తున్నారు. స్వయంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రుల సైతం ప్రజల్లోకి వెళ్లి పింఛన్లు అందించగలుగుతున్నారు. తద్వారా సంక్షేమ పథకాలు బాగానే అమలు చేస్తున్నామని.. బాధ్యతగా పర్యవేక్షిస్తున్నామని ప్రజలకు సంకేతాలు పంపగలుగుతున్నారు.ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడంలో కూటమి ప్రభుత్వం సక్సెస్ అయ్యింది. విజయవాడలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటోల్లోనే ప్రయాణించి వేదిక వద్దకు చేరుకున్నారు. వేలాది మంది ఆటో డ్రైవర్ల సమక్షంలో పథకాన్ని ప్రారంభించారు. వీలున్నంతవరకు ఎటువంటి హడావిడి లేకుండా.. ఆటో డ్రైవర్లతో మమేకం అయ్యారు.

జిల్లా కేంద్రాల్లో మంత్రులు, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు కార్యక్రమా న్ని దిగ్విజయంగా జరిపించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఏదో చేస్తుందన్న ఆలోచనను ప్రజల్లోకి పంపగలిగారు. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం తాము ఎన్నో చేశామని.. చెప్పుకోలేకపో యామన్న బాధ వెనుక..

కూటమి ప్రభుత్వ చర్యలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. అప్పట్లో ప్రభుత్వ పథకం అమలు చేసిన క్రమంలో మీడియా కు ప్రకటనలు ఇచ్చేవారు. వాలంటీర్లతో పని పూర్తి చేయించేవారు.

తాను మాత్రం తాడేపల్లిలో బటన్ నొక్కేవారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రులకు, ముఖ్య నాయకులకు ఎటువంటి పని లేకుండా చేసేవారు. ఆ విషయాన్ని మరిచి తాము అన్నీ చేశామని. కానీ చెప్పుకోలేకపోయామన్న బాధ పడుతున్నారు. కానీ అసలు విషయాన్ని గ్రహించారు కానీ.. ఆయన ఎట్టి పరిస్థితుల్లో చెప్పుకోలేరు.

# ఎకరం రూ.177 కోట్లు

హైదరాబాద్,తెలంగాణ దిశ : హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూమి వేలం రికార్డు సృష్టించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరానికి రూ.177 కోట్లు చొప్పున భూమి పలికింది. టీజీఐఐసీ నిర్వహించిన ఈ వేలంలో, మొత్తంగా ఏడు ఎకరాల 67 సెంట్ల భూమిని ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేజిక్కించుకుం ది. ఈ సంస్థ మొత్తం రూ.1,357 కోట్లకు ఈ భూమి సొంతం చేసు కుంది.టీజీఐఐసీ అధికారుల ప్రకారం, ఈ వేలం రూ.1,357 కోట్లతో పూర్తి అయింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ, హైదరాబాద్ షెడ్యూల్డ్ ఏరియాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం, ఐటీ, ఫార్మా, బయోటెక్ వంటి కంపెనీల కార్యాలయాలకు అనుకూలంగా ఉంది. గతంలో రాయదుర్గంలో ఎకరానికి రూ. 100-120 కోట్ల వరకు పలికేవి. ఈ సారి భారీగా పెరిగాయి. ఈ వేలంలో పాల్గొన్న మరో కొన్ని సంస్థలు కూడా పోటీ పడ్డాయి, కానీ ఎంఎస్ఎన్ రియాలిటీస్ అత్యధిక బిడ్‌తో విజయం సాధించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న ఈ భూమి, టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌లో భాగం. వేలం ప్రక్రియలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేశారు. ఎకరానికి రూ.177 కోట్లు ధర నిర్ణయమై, మొత్తం మొత్తంగా రూ.1,357 కోట్లు వసూలైంది. ఈ ధరలో భూమి అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కూడా చేరుతాయి. ఐటీ కారిడార్ మధ్యలో నాలెడ్జ్ సిటీ, ఫార్మా సిటీ, ఐటీ పార్కుల మధ్య ఈ స్థలం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్లాన్. గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ భూమి ధరలు రెండు రెట్లు పెరిగాయి. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి విపులమైన ఆదాయం లభించడంతో, మరిన్ని ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు మార్గం సుగమమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ. ఈ సంస్థ గతంలో కూడా



రాయదుర్గం ప్రాంతంలో పెద్ద భూములు కొనుగోలు చేసి, కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది. ఈ కొత్త భూమిపై ఐటీ పార్కులు, కార్పొరేట్ ఆఫీసులు నిర్మించే అవకాశం ఉంది. టీజీఐఐసీ ఎండీ శశాంక మాట్లాడుతూ.. తాజా ధర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మునుపటి రికార్డులను బద్దలు కొట్టిందని తెలిపారు. 2022లో కోకాపేట నియోపోలీస్‌లో జరిగిన వేలంలో ఎకరాకు రూ.100.75 కోట్లు గరిష్ఠ ధర పలికిన రికార్డును.. ఈ రాయదుర్గం నాలెడ్జ్ సిటీ వేలం అధిగమించింది. కొత్త రికార్డు ధర రూ.177 కోట్లు కావడంతో.. ఇది గత కోకాపేట ధర కంటే దాదాపు 75% అధిక వృద్ధిని సాధించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పారదర్శక, వ్యాపారానుకూల వాతావరణాన్ని నిర్మిస్తోందని.. పెట్టుబడిదారులు హైదరాబాద్ భవిష్యత్తుపై ఉంచిన నమ్మకానికి ఈ వేలం నిదర్శనమని శశాంక పేర్కొన్నారు. ఈ వేలాన్ని జేఎల్ఎల్ ఇండియా, ఎంఎస్టీసీ సంస్థల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఒకవైపు రాయదుర్గంలో వాణిజ్య భూములకు భారీ ధరలు పలకగా.. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో నివాస భూములు సైతం రికార్డు స్థాయి ధరలను నమోదు చేశాయి.

# భారీగా పెరుగుతున్న ఇళ్ల అద్దెలు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. హైద రాబాద్.. తెలంగాణ రాజధాని. విశ్వనగరంగా గుర్తింపు పొందింది. పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించడంతో ఇక్కడికి కంపెనీలు క్యూ కడుతున్నాయి. దీంతో తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉద్యోగులు హైదరాబాద్‌లో స్థిరపుతున్నారు. కొందరు అద్దెకు ఉంటుండగా, కొందరు ఇళుల కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లు మరియు ఉన్నత స్థాయి రెసిడెన్షియల్ ప్రాంతాలైన గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా, హైదరాబాద్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. 2024లో ఒక స్క్వేర్ ఫీట్ ధర సగటున రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఉండగా, 2025 నాటికి ఇది కొన్ని ప్రాంతాల్లో రూ.11 వేల నుంచి రూ.12,500 దాటింది. దీనికి ప్రధాన కారణాలు ఐటీ రంగ విస్తరణ, మెరుగైన మౌలిక సదుపాయాలు, నగరంలోకి వలస వచ్చే జనాభా పెరుగుదల.అద్దెల విషయానికొస్తే, హైదరాబాద్‌లో అద్దె ధరలు కూడా పెరిగినప్పటికీ, ఇళ్ల ధరలతో పోలిస్తే అవి నిష్పత్తిలో తక్కువ వేగంతో పెరుగుతున్నాయి. గచ్చిబౌలిలో 2 ఃఊఖ అపార్ట్‌మెంట్ అద్దె సగటున రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు ఉంటే, అదే ప్రాంతంలో ఇంటి కొనుగోలు ధర రూ.80 లక్షల నుంచి రూ.1.2 కోట్ల వరకు ఉంటోంది. దీని ఫలితంగా, రెంటల్(అద్దె ద్వారా వచ్చే ఆదాయం శాతం) సగటున 4?5% వద్ద ఉంటోంది, ఇది ఇళ్ల ధరల పెరుగుదలతో సమానంగా లేదు.ఈ పరిస్థితి కొనుగోలుదారులకు ఒక సవాలుగా మారుతోంది, ఎందుకంటే అద్దెకు ఇళ్లు తీసుకోవడం కంటే కొనడం ఖరీదైన ఎంపికగా మారింది

# నష్టాలతో స్టాక్ మార్కెట్లు..!



బిజినెస్ : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కొత్త ఆర్థిక సంవత్సరాన్ని భారీ నష్టాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు సూచీల సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తున్నా యి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా సూచీలు ఒత్తిడికి గురవుతున్నాయి. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 450 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 23,400 మార్క్ వద్ద ఊగిసలాడుతోం ది. ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 374 పాయిం ట్ల నష్టంతో 77,035 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 85 పాయింట్ల నష్టంతో 23,433 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా,హెచ్‌సీఎల్ టెక్నాల జీస్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, మారుతీ సుజుకీ, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎంఅండ్ఎం, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, నెస్లే ఇండియా షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి.

మిశ్రమంగా అమెరికా మార్కెట్లు : అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 74.93 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.బంగారం ఔన్సు 3,174 డాలర్ల మార్క్‌ను దాటింది. అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి. ఎస్ అండ్ పీ సూచీ 0.55 శాతం, డౌజోన్స్ 1 శాతం మేర లాభపడ్డాయి. నాస్‌డాక్ మాత్రం ఫ్లాట్‌గా ము గిసింది. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు లాభాల్లో ట్రేడవుతు న్నాయి. ఆస్ట్రేలియా ఎఎస్ఎక్స్ సూచీ 0.63 శాతం, జపాన్ నిక్కీ 0.58 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 1.05 శాతం, షాంఘై 0.48 శాతం లాభంతో కదలాడుతున్నాయి.

# ఉక్కిరిబిక్కిరవుతున్న సచివాలయ ఉద్యోగులు!

## - సంబంధం లేని శాఖల పనుల అప్పగింతతో తీవ్ర పని భారం



**గుంటూరు,తెలంగాణ దిశ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అనేక అంశాలపై క్షేత్ర స్థాయిలో సమాచారం తెలుసుకునేందుకు సచివాలయ ఉద్యోగులతో ఉన్నతాధికారులు పలు రకాల సర్వేలు చేయిస్తున్నారు. ఒక సర్వే పూర్తవ్వగానే మరో సర్వే బాధ్యతలు అప్పగిస్తున్నారు. దీంతో, ఉద్యోగులు క్షేత్ర స్థాయి సర్వేలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సచివాలయ ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండడం, ఇతర ప్రాంతాల బాధ్యతలు కూడా వారికే అప్పగించడంతో పనిభారం మరింత పెరిగింది. దీంతో, వివిధ ధ్రువపత్రాలు, ఇతర పనుల కోసం సచివాలయాలకు వచ్చే వారికి వారు అందుబాటులో ఉండలేకపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 11 మంది, పట్టణ ప్రాంతాల్లో పది ఉద్యోగులతో గత ప్రభుత్వం సచివాలయాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఏడుగురు, పట్టణ ప్రాంతాల్లో ఆరుగురు మంది మాత్రమే ఉంటున్నారు. బ్యాంకర్లు తమ ఖాతాదారుల ఆధార్ లింక్, ఇకెవైసి బాధ్యతలను కూడా ఇటీవల సచివాలయాల ఉద్యోగులకు అప్పగించడం వివాదస్పదమైంది. ఈ పనిని బ్యాంకు ఉద్యోగులు చేయాల్సి ఉండగా వివిధ పథకాల కింద నిధులు జమ చేసే పేరుతో అధికారులు ఈ బాధ్యతలను తమకే అప్పగించారని సచివాయాల ఉద్యోగులు వాపోతున్నారు. ఐటి శాఖ చేయాల్సిన వర్క్ ఫ్రం హోం సిటిజన్స్ గుర్తింపు సర్వేనూ తమకే అప్పగించినట్టు చెబుతున్నారు. తాజాగా పి4 సర్వే మొత్తం సచివాలయాలకు అప్పగించారు. పరిశ్రమల శాఖ నిర్వహించాల్సిన ఎంఎస్ఎంఇ సంస్థల గుర్తింపును తమకే అప్పగించారని సచివాలయాల ఉద్యోగులు వాపోతున్నారు. తుపాన్లు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా హౌస్ హోల్డ్ మ్యాపింగ్, వ్యక్తుల నివాసిత గుర్తింపు వివరాల నమోదుకు ఇంటి ఫొటోలు, జియోట్యాగింగ్ బాధ్యతలు ఇటీవల సచివాలయాల ఉద్యోగులు పూర్తి చేశారు. నేషనల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా చిన్నారులను గుర్తించే, ఆధార్‌లో నమోదు చేయించే బాధ్యతలను కూడా వారికే అప్పగించారు. చర్మకారులకు పలు పథకాల అమలుకు లబ్ధిదారులను గుర్తించడం, పింఛనుదారుల్లో అనర్హుల గుర్తింపునకు వారికి నోటీసులు జారీ చేయడం, వికలాంగులను తిరిగి వైద్య పరీక్షలకు పంపడం తదితర పనులను సచివాలయ ఉద్యోగులతోనే చేయిస్తున్నారు. సహకార సంఘాల్లో రికార్డుల కంప్యూటీకరణలో భాగంగా రైతులకు ఇకెవైసి చేయాల్సిన సంబంధిత శాఖ ఉద్యోగులకు కాకుండా ఈ పని కూడా సచివాలయాల ఉద్యోగులకే అప్పగించారు. సిటిజన్ గుర్తింపు గుర్తింపు సర్వే మున్సిపల్, గ్రామ పంచాయతీలు చేయాల్సి ఉండగా ఈ పని కూడా సచివాలయ ఉద్యోగులతో చేయిస్తున్నారు. రైతులకు సంబంధించిన భూ ఆధార్ నమోదును సచివాలయాల్లోని వ్యవసాయ సహాయకుడికి అప్పగించారు. బియ్యం కార్డుల్లోని సభ్యులు ఇకెవైసి బాధ్యతను విఆర్ఓ చేయాల్సి ఉండగా, ఈ పని కూడా తమకే అప్పగించారని సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వలంటీర్లు చేసిన ప్రతి పనినీ సచివాలయాల ఉద్యోగులకు అప్పగించారు. వివిధ శాఖల ఉద్యోగులు చేయాల్సిన అన్ని పనులనూ తమకే అప్పగిస్తున్నారని, దీనివల్ల సచివాలయాలకు వచ్చే ప్రజలకు ఉద్యోగులు అందుబాటులో ఉండలేకపోతు న్నారని,.తద్వారా పౌర సేవల్లో కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని సచివాలయాల ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అంకమ్మరావు తెలిపారు. మున్సిపాలిటీల్లో, మండల పరిషత్తుల్లో అనేకమంది ఉద్యోగులు ఉన్నా ప్రతి పనికీ సచివాలయాల ఉద్యోగులకు అప్పగించేస్తున్నారని ఆయన చెప్పారు.

# వైసీపీ యూ టర్న్..!

**గుంటూరు,,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయితే వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని జగన్ దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకపోతే తప్పుడు సంకేతాలు వెళతాయని, నేతలు కూడా గ్రామ, పట్టణ స్థాయిలో డీలా పడే అవకాశముందని జగన్ భావిస్తున్నా రు. గెలుపోటములతో సంబంధం లేకుండా పోటీకి దిగితే ఖచ్చితంగా పార్టీ ఎదుగుదలకు అది కారణమవుతుందని వైఎస్ జగన్ భావిస్తున్నారు. అందుకే ఇటీవల జరిగిన నేతల సమావేశంలో బూత్ లెవెల్ కమిటీలు వేయాలని జగన్ ఆదేశించారు. బూత్ లెవెల్ కమిటీల నుంచి పార్టీని బలోపేతం చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలోనే జగన్ ఉన్నారని తెలిసింది. పులివెందుల ఎంపీటీసీ ఉప ఎన్నిక చూసిన తర్వాత కొందరు నేతలు స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉండాలని జగన్ ఎదుట ప్రతిపాదన పెట్టారు. అయితే జగన్ మాత్రం ఇందుకు అంగీకరించలేదు. ఓటమికి భయపడి ఎన్నికల్లో పోటీ చేయకపోవడం కార్యకర్తల్లోనూ, గ్రామీణ నాయకత్వంలోనూ అసహనం ఏర్పడుతుందని జగన్ అంచనా వేశారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయడం వల్ల రెండు ఉపయోగాలుంటాయని జగన్ అంచనా వేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుంది. రెండు గ్రామ స్థాయిలో అధికార, విపక్ష వర్గాలుగా విడిపోయి వచ్చే ఎన్నికలకు తమకు అడ్వాంటేజీగా మారుతుందని జగన్ అంచనా వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తలపడాల్సిందేనని జగన్ నేతలకు ఇప్పటికే సూత్రప్రాయంగా చెప్పారని తెలిసింది. నియోజకవర్గ ఇన్ ఛార్జులు కూడా తమ ప్రాంత పరిధిలోని పార్టీకి నమ్మకమైన నేతలకు, కార్యకర్తలకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కూడా జగన్ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఏడాది మొదట్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి.

# నిరుద్యోగమే నిరసనలకు కారణమా?

**భారత్ పొరుగు దేశమైన నేపాల్ మాదిరిగానే లడఖ్ యువత ఇటీవల పెద్ద ఎత్తున నిరసన బాటపట్టారు. ఈ నిరసనల్లో పోలీసుల కాల్పుల్లో నలుగురు ప్రాణాల్ని సైతం కోల్పోయారు. కేవలం కొన్ని లక్షల మంది ఉన్న లడఖ్‌లో నిరసనలు జరగడానికి కారణం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమా కాదని బిజెపి వారిస్తోంది. మరేంటి కారణం.. అంటే నిరుద్యోగమే ప్రధాన కారణమని తెలుస్తోంది. లడఖ్ వివరాల్లోకి వెళితే..**



హెచ్చుస్థాయిలోనే అక్షరాస్యత..: లడఖ్‌లో ఉన్నది మూడు లక్షల జనాభానే. అక్కడ హిందువులు, ముస్లింలు, బౌద్ధ మతస్తులు ఉన్నారు. 90 శాతం గిరిజనులే. లడఖ్‌లో జాతీయ విద్యా పథకాలు మాత్రం పేలవంగానే అమలవుతున్నా.. అక్షరాస్యత శాతం ఎక్కువగానే ఉంది. పురుషులు 89 శాతం, మహిళలు 65 శాతం మంది అక్షరాస్యులున్నారు. ఇక్కడ ఉపాధ్యాయుల తరచూ బదిలీలతో పట్టణం వెలుపల ప్రాథమిక సెకండరీ స్థాయి విద్యా బోధనలు అంతంత మాత్రమనే చెప్పుకోవచ్చు. అయినప్పటికీ అక్కడ చిన్నారులు, తల్లిదండ్రులు చదువుకు ప్రాధాన్యమిస్తుండడం గమనార్హం.

వ్యవసాయం..: దాదాపుగా ఇక్కడ వర్షపాతం ఉండదు. పంటలు హిమనదీయ కరిగే నీటి కాలువలు, బుగ్గలు మీదే పంటలు పండుతాయి. సింధు నదీ లోయలలో దాని ఉపనదులపైనే గ్రామస్తులు ఆధారపడతారు. వారు ఎక్కువగా బార్లీ,
గోధుమలు, బఠానీలను పడిస్తారు. పండ్లలో నేరేడు, ఆపిల్స్‌ని పండిస్తారు. మరోవైపు పశువుల పెంపకందారులు పాడి, ఉన్నిలను ఉత్పత్తి చేస్తారు. మేక ఫైబర్‌లను వీరు కాశ్మీర్‌కు వర్తకం చేస్తారు. అయితే లడఖ్‌వాసులు ఆధునిక యంత్రాలతో వ్యవసాయం చేయడానికి మాత్రం విముఖత చూపుతున్నారు.

టూరిజం..: హిమాలయ పర్వతాలు, పాంగోంగ్ సరస్సు హొయలు, లోయలు.. అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు పర్యాటకుల్ని కనువిందు చేస్తాయి. లడఖ్ ప్రధాన ఆర్థిక వనరు పర్యాటకమే. 1974 నుంచే ఇక్కడ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోంది. గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వాలు ఈ రంగంలోనే వేలాదిమందికి ఉద్యోగ అవకాశాల్ని కల్పించాయి. ఇక్కడికి యూరోపియన్, అమెరికన్లు, భారతీయులు ఎక్కువమంది వస్తారు. ఇక్కడి పర్యావరణం పర్యాటకుల్ని ఆకర్షిస్తున్నా.. మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవు. విపరీతంగా నీటికొరత ఉంది. హిమాలయ పర్వతాల నుంచి కరిగే నీటిపైనే ఆధారపడడం.. పైపెచ్చు.. ఎక్కడికక్కడ ఆనకట్టల ద్వారా దిగువకు నీరు లేకపోవడంతో.. అక్కడ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పైగా ఉష్ణోగ్రతల్లో మార్పులు కారణంగా వేసవిలో మంచు పర్వతాలు విపరీత స్థాయిలో కరుగుతున్నాయి. దీంతో శీతాకాలంలో నీటి సమస్య లేకపోయినా.. వేసవిలో మాత్రం నీటి కోసం అల్లాడుతున్నారు. సమ్మర్‌లోనే పర్యాటకుల రద్దీ ఎక్కువ. ఆ సమయంలోనే నీటి కొరత వల్ల పర్యాటకుల సంఖ్య కూడా తగ్గుముఖం పడుతుంది. ఇది వారి జీవనాధారంపైనే ప్రభావం చూపుతుంది. నిరుద్యోగం..: 2021-22లో 534 నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలకు 50 వేల దరఖాస్తుల్ని పంపారు. అంటే ఒక ఉద్యోగానికి ఆరుగురు పోటీ పడుతున్నారన్నమాట. ఈ విషయాన్ని స్వయంగా సబార్డినేట్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెల్లడించింది. 2021-22లో లడఖ్ నిరుద్యోగం 9.8 శాతం. అదే 2022-23కి 26.5 శాతానికి చేరిందని పార్లమెంటు సమావేశాల సందర్భంగా 2023లో రాజ్యసభలో ఎంపీలే వెల్లడించారు. ఇది జాతీయ సగటు నిరుద్యోగ రేటు 2021-22 14.9 శాతం, 2022-23 లో 13.4 శాతానికంటే ఎక్కువ.

సమస్యను పక్కదోవ పట్టించిన మీడియా: జాతీయ మీడియా మాత్రం అసలు సమస్యను పక్కకు నెట్టేసింది. ఇటీవల కాలంలో మీడియా ఏకాడికి లడఖ్ నిరసనల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ పుంట్సోగ్ స్టాంజిత్ తెపాగ్ పాల్గొనడాన్నే హైలెట్ చేసింది. పూర్తిగా బిజెపికి వత్తాసునిచ్చింది. నిరసనలకు ముందు ఉద్యమకారుడు వాంగ్‌చుక్ నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక నిరసనల గురించి ప్రసంగించారని.. ఆయన ఆయా దేశాల యువత చేపట్టిన నిరసనల్ని హైలెట్ చేయడం వల్లే బిజెపి కార్యాలయానికి ఆందోళనకారులు నిప్పుపెట్టారని బిజెపి నేతలు ఆయనపై విరుచుకుపడ్డారు. ఇంత పెద్దఎత్తున నిరసనలు జరగడానికి కారణం.. కాంగ్రెస్ పార్టీ, కౌన్సిలర్ పుంట్సోగ్ నిరసనకారుల్ని రెచ్చగొట్టడం వల్లే జరగాయని బిజెపి ఆరోపిస్తోంది.

అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నట్లు ప్రత్యేక రాష్ట్ర హోదా కానీ.. ఆ డిమాండ్ తలెత్తడానికి గల కారణాల్ని కానీ మీడియా పట్టించుకోవడం లేదు. ఇదెంత దారుణం లడఖ్ జమ్మూకాశ్మీర్ కిందకే వస్తుంది. అధికారిక లెక్కల ప్రకారం 1995 నుంచి సొంతంగా కౌన్సిల్ పాలన సాగుతుంది. 2019 ఆగస్టు 5న జమ్మూకాశ్మీర్‌కి ప్రత్యేక హోదా రద్దు చేయడంతో.. లడఖ్ వాసులు ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేయడం ప్రారంభించారు. గిరిజనుల కోసం ప్రత్యేక అధికారాలు కలిగిన 6వ షెడ్యూల్ కిందకి లడఖ్‌ని తీసుకురావాలని వారు నినదిస్తున్నారు. 6వ షెడ్యూల్ ద్వారా.. జిల్లా కౌన్సిల్‌లు, శాసన, న్యాయ పరిపాలన స్వయం ప్రతిపత్తిని కలిగి ఉంటాయి. అక్కడి భూమి.. పరిపాలనా, చట్టాలు అన్నీ వారి అధీనంలోకి వస్తాయనే కారణంతోనే లడఖ్ ప్రజలు రాష్ట్ర హోదా కోసం నిరసనలు చేస్తున్నారు. ఇక్కడి చైనా సరిహద్దు ప్రాంతంగా ఉందని.. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది.

# అమరావతికి హైస్పీడ్ కారిడార్..

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు, మౌలిక వసతుల కల్పన, హైస్పీడ్ కారిడార్లపై ఫోకస్ చేసింది. ఎప్పటికప్పుడూ కేంద్ర ప్రభుత్వంతో వందే భారత్ రైళ్లు పెంచడం, బుల్లెట్ రైలు అవకాశాలపై చర్చలు జరుపుతూనే.. రాష్ట్రంలో వీలున్నచోట హైస్పీడ్ కారిడార్ల ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఏపీకి మరో హైస్పీడ్ కారిడార్ రానుంది. కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి-16 ఏపీ మీదుగా వెళ్తుండగా.. దీనికి సమాంతరంగా ఒక కొత్త హైవే నిర్మించాలని కేంద్ర రవాణా, జాతీయ రహ దారుల మంత్రిత్వశాఖ (మోర్త్) నిర్ణయం తీసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి ఏపీ మీదుగా తమిళనాడు రాజధాని చెన్నైకి గ్రీన్‌ఫీల్డ్ హైస్పీడ్ కారిడార్ నిర్మించేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌పై మోర్త్ ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఇందుకోసం సలహా సంస్థను ఎంపికచేసి, హైవే ఎలా నిర్మించాలనే దానిపై అధ్యయనం చేయించనుంది. ఇప్పటికే కోల్‌కతా-చెన్నై హైవేలో భాగంగా కత్తిపూడి-కాకినాడ నుంచి ఒంగోలు వరకు జాతీయ రహదారి 216 ఉంది. కేంద్రం తాజాగా కోల్‌కత్తా నుంచి చెన్నై మధ్య హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త హైవే విశాఖపట్నం సిటీకి సమీపం నుంచి వెళ్లుంది. విజయవాడ సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌తో హైస్పీడ్ కారిడార్ కలపనున్నారు. తద్వారా గుంటూరు అవతల అదే ఔటర్ రింగ్ రోడ్ నుంచి మిగిలిన భాగం కొనసాగుతుంది. ఆ మార్గాన్ని చెన్నై వరకు నిర్మించకపోయినా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మధ్య కోల్‌కతా-చెన్నై హైవేలో కలపాలని మోర్త్ ప్లాన్ చేసింది. దీన్ని పూర్తి స్థాయిలో చెన్నై వరకు కొనసాగిస్తేనే గ్రీన్‌ఫీల్డ్‌తో పాటు, యాక్సెస్ కంట్రోల్ హైవే నిర్మాణం జరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత కోల్‌కతా-చెన్నై హైవే మీద వాహనాల రద్దీ అధికంగా ఉంది. రోజురోజుకూ విపరీతంగా రద్దీ పెరుగుతుండటంతో ఈ హైవే అవసరం ఉంది. కానీ పూర్తి మార్గంలో ఆరు వరుసలు



నిర్మించ లేదు. కొన్ని ప్రాంతాల్లో 4 లేన్లు మాత్రమే ఉన్నాయి. దాంతో వాహనాలు వేగంగా వెళ్లే అవకాశం లేదు. ఈ కారణంతో కోల్‌కతా-చెన్నై హైవేకి సమాంతరంగా మరొక హైస్పీడ్ కారిడార్ నిర్మాణం పూర్తయితే వాహనదారులకు భారీ ఊరట కలుగుతుంది. ఈ హైవే కొత్త ప్రాంతాల మీదుగా వెళ్లడంతో అవి అభివృద్ధి చెందేందుకు అవకాశాలుంటాయి. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు 7 హైవేల మీదుగా వెళ్తుంది కనుక అభివృద్ధి జరిగేందుకు వీలుంటుంది. హైస్పీడ్ కారిడార్ అందుబాటులోకి వస్తే ఉత్తర, తూర్పు భారత్.. దక్షిణాది రాష్ట్రాలను అనుసంధానం చేస్తుందని మోర్త్ భావిస్తోంది. విజయవాడ, అమరావతి చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు హైస్పీడ్ కారిడార్ వెళ్లే సమీపం ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతుంది. కొత్త కంపెనీలు, పరిశ్రమలు వస్తాయి. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం అమరావతికి మరింత ప్రయోజనం చేకూర్చు తుంది. నెల రోజుల్లో ఈ హైస్పీడ్ కారిడార్‌పై స్పష్టత రానుంది. మోర్త్ ఉన్నతాధికారులు ప్రాజెక్టు ఎలైన్‌మెంట్ల తయారీని పరిశీలిస్తు న్నారు. ఎలైన్‌మెంట్ మీద కసరత్తు పూర్తయితే ఖరగ్‌పూర్- చెన్నై హైస్పీడ్ కారిడార్ వెళ్లే రాష్ట్రాల ప్రభుత్వాలతో సమావేశమై, వారి పర్మిషన్, అభ్యంతరాలు స్వీకరించి తుది ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయం, భూసేకరణ కీలకం కానున్నాయి.

# 100 రూపాయలతో రిజిస్ట్రేషన్

**కాకినాడ,తెలంగాణ దిశ :** ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. అక్టోబర్ నుంచి గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకునేలా నిర్ణయం తీసుకుంది. పది లక్షల రూపాయల విలువ కలిగిన భూములకు 100 రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకునే వేసులుబాటు కల్పించింది. అంతకుమించి అయితే వేయి రూపాయల రుసుము తీసుకోనుంది. గ్రామ సచివాలయాల్లోనే ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగనుంది. దీని ద్వారా ప్రజలకు మరింత సులువైన సేవలు అందించినట్టు అవుతుంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా ఆనందించదగ్గ విషయమే.ప్రస్తుతం రాష్ట్రంలో భూమి కలిగిన పట్టాదారుల్లో లక్షలాదిమంది జీవించలేరు. కానీ వారి పేర్లతో ఇప్పటికీ పట్టాలు కొనసాగుతున్నాయి. ఇది భూ హక్కుదారులకు ఇబ్బందికరమే. వెబ్ లాండ్ రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 85, 41,002 మంది పట్టాదారులు ఉన్నారు. వారిలో 3,91,405 మంది ఇప్పటికే మరణించారు. అంటే మొత్తం పట్టాదారుల్లో 4.58 శాతం మంది జీవించలేరు అన్నమాట. ఈ భూములు వారసుల స్వాధీనంలోనే ఉన్నా వారి పేర్లతో బదిలీ కాకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. భూ బదలాయింపులకు గాను తక్కువ రుసుముతో గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు చేపట్టింది. అక్టోబర్ నుంచి ఈ కొత్త విధానం అమలు కానుంది.వారసత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఒక శాతం స్టాంప్ రుసుము చెల్లించాలి. దశాబ్దాలుగా తమ వద్ద ఉన్న భూములను మళ్లీ రుసుము కట్టాలన్న ఆవశ్యకత ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే అంత మొత్తంలో భరించలేని వారు ఉన్నారు.

# రూ.7 లక్షల కోట్లు ఆవిరి



- దలాల్ స్ట్రీట్‌కు ఎఫ్ఐఐ సెగలు
- సెన్సెక్స్ 600 పాయింట్ల పతనం
- ఇండిగో షేర్ల కుదేలు

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లపై విదేశీ మదుపర్లు ముఖం చాటేస్తోన్నారు. వరుస అమ్మకాలతో దలాల్ స్ట్రీట్‌కు సెగలు పుట్టిస్తున్నారు. రూపాయి రికార్డ్ పతనం, భారత్ %-% అమెరికా వాణిజ్య ఒప్పందంపై సానుకూల సంకేతాలు కానరాకపోవడం, విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐఐ) అమ్మకాలతో సోమవారం సెన్సెక్స్, నిఫ్టీలు కుప్పకూలాయి. బిఎస్ఇ సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగి.. తుదకు 610 పాయింట్లు లేదా 0.71 శాతం పతనమై 85,103కు పరిమితమైంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 226 పాయింట్లు లేదా 0.86 శాతం కోల్పోయి 25,961 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయింట్లకు పైగా నష్టపోయింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.7 లక్షల కోట్లపైగా ఆవిరై రూ.463 లక్షల కోట్లకు తగ్గింది. దీంతో ఒక్కపూటలోనే ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు కరిగిపోయినట్లయ్యింది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి మినహా మిగిలిన 27 షేర్లు ప్రతికూలతను చవిచూశాయి. బిఇఎల్, ఎటెర్నెల్, ట్రెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ అధికంగా నష్టపోయాయి. యుఎస్ ఫెడ్ ఈ నెల 10న వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి శుక్రవారం ఒక్క పూటలోనే రూ.439 కోట్లను ఉపసంహరించుకోగా.. డిసెంబర్‌లో ఇప్పటివరకు రూ.6,584 కోట్ల విలువైన స్టాక్స్‌ను తరలించుకుపోయారు. ఇది మార్కెట్లపై మరింత ఒత్తిడిని పెంచిందని నిపుణులు భావిస్తున్నారు. ఇండిగోలో నెలకొన్న సంక్షోభంతో దాని మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్లలో భారీగా క్షీణించాయి. ఇప్పటికే గత ఐదు సెషన్లలో 9 శాతానికి పైగా నష్టపోగా.. సోమవారం సెషన్‌లో ఏకంగా 8.28 శాతం లేదా రూ.444.75 నష్టంతో రూ.4,926.55 వద్ద ముగిసింది.

# తెలంగాణ రాష్ట్ర రహదారుల్లో సరికొత్త శకం



హైదరాబాద్: తెలంగాణలో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేం దుకు కీలకమైన హైదరాబాద్ - విజయవాడ నేషనల్ హైవే ను 8 లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ. 10,400 కోట్లుగా ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించి డీపీఆర్ తయారీ జరుగుతోంది. డీపీఆర్ ఖరారైన తర్వాత నిధులు మంజూరై.. నిర్మాణ పనులు వేగవంతంఅవుతాయి. ఈ విస్తరణతో రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణసమయం తగ్గి, ట్రాఫిక్ రద్దీ సమస్య తీరుతుందని.. వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర రహదారుల రంగంలో సరికొత్త శకం మొదలుకా నుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను కలిపే కీలకమైన 'జాతీయ రహదారి 65 (ఔఊ-65)'పై భారీ ప్రాజెక్టుకు ప్రణాళికలు సిద్ధమవు తున్నాయి. రవాణా రంగానికి జీవనాడిగా భావించే హైదరాబాద్ - విజయవాడ నేషనల్ హైవేను ఏకంగా 8 లైన్ల రహదారిగా విస్తరించడానికి రంగం సిద్ధమవుతోంది. ఈ మెగా ప్రాజెక్టు అంచనా వ్యయం దాదాపు రూ. 10,400 కోట్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న ఈ రహదారిని ఎనిమిది లైన్ల వరకు విస్తరించడం ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాక.. ఈ మార్గంలో తరచూ ఎదురయ్యే ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక సిద్ధమవుతోంది. డీపీఆర్ ఖరారు అయిన వెంటనే.. జాతీయ రహదారుల సంస్థ లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు చేయడంతో... సాంకేతిక ఆమోదం లభిస్తుంది. సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే.. ప్రాజెక్టును టెండరింగ్ ప్రక్రియ ద్వారా నిర్మాణ సంస్థలకు అప్పగిస్తారు. ఆ తర్వాత.. భూసేకరణ వంటి అంశాలను పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు మొదలుపెట్టనున్నారుఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ నూతన ప్రాజెక్టుల నిర్మాణంలో రికార్డులను సృష్టిస్తూ వేగంగా దూసుకుపోతోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను సైతం హైదరాబాద్‌తో అనుసంధానించాలనే లక్ష్యంతో కొత్త జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నిర్మాణాలను, ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేస్తున్నారు. హైదరాబాద్ - విజయవాడ కారిడార్ విస్తరణతో ఈ మార్గంలో పరిశ్రమలు, లాజిస్టిక్స్ హబ్‌లు మరియు ఇతర వ్యాపార కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతుంది. ఎనిమిది లైన్ల రహదారి వలన హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్యాసింజర్ వాహనదారులు, అలాగే వస్తు రవాణా చేసే లారీలు వేగంగా.. సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతారు. తద్వారా.. ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయి.

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం!




న్యూఢిల్లీ: ఇండిగో విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంత రాయం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయా న మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా విమానాశ్ర యాల కార్యకలాపాలపై 24 గంటల సమీక్షను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను ప్రధాన విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయంపై రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. "డిసెంబర్ 3వ తేదీ నుంచి ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు మొదలైనప్పటి నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయి," అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామాలను "అసాధారణ పరిస్థితి"గా అభివరి?ంచిన ఆయన, ఉన్నతస్థాయిలో తక్షణ జోక్యం అవసరమని స్పష్టం చేశారు. ఇటీవల తమ మంత్రిత్వ శాఖ, డీజీసీఏ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వెళ్లి తనిఖీలు చేయాలని, ప్రయాణికులతో మాట్లాడి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఎయిర్‌లైన్ సిబ్బంది సేవలపై ఆరా తీయాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, గత కొన్ని రోజులుగా కార్యాచరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు సోషల్ మీడియాలో భారీ క్యూలు, చెక్-ఇన్ ప్రక్రియలో జాప్యం, విమానాల సమాచారంపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి అధికారుల నివేదికలు అందిన తర్వాత, రానున్న 24 గంటల్లో మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంలో చిక్కుకుంది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. తీరుతో ప్రయాణికుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇండిగో విమానాలు రద్దయ్యాయి.. అయితే.. కొన్ని విమానాలు మాత్రం ఆలస్యంగా నడుస్తున్నాయి.. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు గోవా, అహ్మదాబాద్‌లో సర్వీసులు రద్దయ్యాయి.. సాంకేతికలోపం, సిబ్బంది కొరతతో విమానసేవల్లో సమస్యలు మొదలయ్యాయి.. ఈ క్రమంలో ఇండిగో ఫ్లైట్స్ క్యాన్సిలేషన్స్ ఎఫెక్ట్ పెళ్లిళ్లు, శుభకార్యాలపై కూడా పడుతోంది.. ఓచోట కొత్త జంట వాళ్ల రిసెప్షన్‌కి వాళ్లే వెళ్లలేకపోతే.. మరోచోట పెళ్లికొడుకు ఎయిర్‌పోర్ట్‌లో ఇరుక్కుపోయాడు.. ఈ వారం ఇండిగో విమానాల రద్దు కారణంగా వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు, అయితే ఈ అంతరాయం ముఖ్యంగా వధూవరులను తీవ్రంగా దెబ్బతీసింది. ఒక జంట వీడియో కాల్ ద్వారా తమ వివాహ రిసెప్షన్‌కు జరుపుకుంటే.. మరికొందరు వివాహ వేడుకలను రద్దు చేసుకోడానికి రెడీ అయ్యారు. కొందరైతే పెళ్లి వాయిదా వేయడం ఇష్టం లేక ఖరీదైన చార్టర్ ఫ్లైట్‌ను బుక్ చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ యువకుడు తన వెడ్డింగ్ కార్డును చూపిస్తూ..ఎయిర్‌లైన్స్ సమస్య కారణంగా నా పెళ్లికి నేను హాజరుకాలేకపోతున్నాను అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేస్తూ..ఇది నా స్వంత పెళ్లి.. కానీ నేను వెళ్లలేకపోతున్నాను.

# సౌదీలో మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు



న్యూఢిల్లీ సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం.

## కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..!


న్యూఢిల్లీ: వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్‌లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్ లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్ లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్ట ర్స్‌కుసమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి.

భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

# ఎమ్మెల్యే పనితీరుపైనా చంద్రబాబు సర్వే!

విజయవాడ, : ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ టూ వన్ భేటీల తర్వాత ఎమ్మెల్యే పనితీరు మెరుగైందని చంద్రబాబు అన్నారు. 37 మంది శాసనసభ్యులు మినహా మిగతా అందరి పనితీరు మెరుగుపడిందని.. ఓ 37మంది ఎమ్మెల్యేల పనితీరు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపైనా సర్వే నివేదికలు తెప్పించుకుం టున్నానన్న చంద్రబాబు.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. బీజేపీ కోసం ఆర్ఎస్ఎస్ ఎలా నిస్వార్థంగా పనిచేస్తోందో.. అదే తరహాలో ఓ సిద్ధాంతం ప్రకారం పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపైనా చంద్రబాబు చర్చించారు. వైఎస్ జగన్ అర్థం పర్థం లేకుండా మాట్లాడే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్న మాటలకు విలువ లేదన్న చంద్రబాబు.. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం చంద్రబాబు తిరుమల పరకామణి కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణిలో రూ.70వేల చోరీ చేసి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధమయ్యారంటే ఎంత సంపాదించి ఉండొచ్చని చంద్రబాబు ప్రశ్నించారు. పరకామణి కేసులో వైఎస్ జగన్ శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని చంద్రబాబు విమర్శించారు, వైఎస్ జగన్‌కు దేవుడు అన్నా, భక్తుల మనోభావాలు అన్నా పట్టింపులేదని.. దొంగతనాన్ని కూడా తప్పు కాదనే వాళ్లను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని మండిపడ్డారు. తిరుమల శ్రీవారి భక్తులు, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చంద్రబాబు అన్నారు.మరోవైపు ఏపీలో లేడీ డాన్ల వ్యవహారం చర్చనీయాంశమవుతున్న వేళ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో అరుణ, అరవ కామాక్షి వ్యవహారం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లేడీ డాన్ల విషయంపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ సందర్భంగా స్పందించారు. వైసీపీ హయాంలో నెల్లూరులో మాఫియా చాపకింద నీరులా విస్తరించిందని ఆరోపించారు. లేడీ డాన్లు తయారు కావటం ఆశ్చర్యమేసిందన్న చంద్రబాబు..నేరాలకు పాల్పడే వారి తోకలు కట్ చేస్తామని హెచ్చరించారు.అమరావతిలో సమస్యలు పరిష్కారమై ప్రశాంతంగా ఉంటే.. కొంతమంది తట్టుకోలేకపోతున్నారన్న చంద్రబాబు... రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక టీడీపీ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్న వాస్తవాన్ని తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా గుర్తిస్తున్నాయన్న చంద్రబాబు.. పరోక్షంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ఏపీలో జోనల్ వ్యవస్థ: ఏపీ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా జోన్ వ్యవస్థను తీసుకొస్తామని చెబుతున్నారు. బాబు నో మూడు జోన్లు అన్న మాట రావడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ తెచ్చిన మూడు రాజధానుల ఫార్ములాకు కౌంటర్‌గానే జోన్ స్లోగన్ అందుకున్నారన్న టాక్ వినిపిస్తోంది.మళ్లీ ఫ్యూచర్‌లో కూడా ఆర్థిక, న్యాయ, పరిపాలనా రాజధాని అని లేనిపోని రచ్చ లేకుండా..డెవలప్‌మెంట్ మోడల్‌తో జోన్ సిస్టమ్‌కు ప్రపోజల్ రెడీ చేస్తున్నారట. అభివృద్ధి కోసమే జోన్ వ్యవస్థ అని బాబు చెప్తున్నప్పటికీ..వైసీపీని పూర్తిగా కార్నర్ చేయడానికే అన్న చర్చ అయితే జరుగుతోంది. అయితే మూడు ప్రాంతాలను మూడు జోన్లుగా చేసి..స్పెషల్ బోర్డు..స్పెషల్ ఆఫీసర్లను కూడా పెట్టేందుకు అంతా సిద్ధమవుతోందట. అభివృద్ధి పనులు, పెట్టుబడులు, ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ఇంప్లిమెంట్ అయ్యేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. విశాఖ, అమరావతి, రాయలసీమను ఆర్థిక జోన్లుగా డివైడ్ చేసి..ప్రతీ జోన్‌కు మూడు కమిటీలు ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. విశాఖ జోన్‌లోకి ఉత్తరాంధ్రలోని 9 జిల్లాలు..అమరావతి జోన్‌లోకి 8 జిల్లాలు, రాయలసీమ జోన్‌లోకి 9 జిల్లాలు రాబోతున్నాయి. రాయలసీమ జోన్‌కు తిరుపతి కేంద్రంగా ఉండబోతోంది. మూడు ఎకనామిక్ జోన్లకు కలిపి సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఓ స్టీరింగ్ కమిటీ కూడా ఉండేలా వ్యూహరచన చేస్తున్నారట.అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకూడదనేదే తమ ఆలోచన అంటున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. రీజనల్ బోర్డులతో అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. ఏపీలో గతంలో ఉన్న 13 జోన్ల వ్యవస్థను మార్చి, మూడు ప్రధాన జోన్లుగా చేయాలనే ప్రతిపాదన చర్చలో ఉంది. 2024 ఎన్నికల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావించారుఇప్పుడు అమల్లోకి తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జోన్‌లో పోర్టులు, టూరిజం, ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ చేయనున్నారట. కోస్తా జోన్‌లో రాజధాని అమరావతి అభివృద్ధి, అగ్రికల్చర్, ఎ హబ్‌లు వంటి అంశాలు కీలకంగా కానున్నాయి. రాయలసీమ జోన్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌తో పాటు ప్రాజెక్టులు, ఇన్వెస్ట్‌మెంట్లను అట్రాక్ట్ చేసే వ్యూహం ఉందట. ప్రతి జోన్‌కు సెపరేట్ బడ్జెట్, మానిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామంటోంది సర్కార్.పబ్లిక్ అటెన్షన్ గ్రాబ్ చేసేలా రీజనల్ బోర్డులపై టైమ్ చూసి లీకులు ఇచ్చారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఫార్ములా ఎలాగూ సక్సెస్ కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం అమరావతి కేంద్రంగానే అభివృద్ధి చేస్తోందన్న విమర్శ ఉంది. అందుకే చంద్రబాబు రీజనల్ బోర్డుల ఏర్పాటుకు ప్లాన్ చేశారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఎజెండాకు కౌంటర్‌గా..జోన్ నినాదం ఎత్తుకున్నారని చెప్పుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో డెవలప్‌మెంట్‌ను స్పీడప్ చేశారు.రాజధాని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తూనే ఏపీలో మూడు ప్రాంతాల ఈక్వల్‌గా డెవలప్ చేయాలన్న స్టాండ్‌తో బాబు ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ విమర్శలు చేయకుండా..అపోజిషన్‌కు అసలు చాన్సే ఇవ్వొద్దన్న ఆలోచనతో బాబు ఉన్నారట. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి..పెట్టుబడులు..ఒక్క మాటలో చెప్పాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ అన్నట్లుగా రీజనల్ బోర్డులను తెస్తున్నారట. బాబు చెబుతున్న మూడు జోన్ల నినాదం ఏపీ రూపురేఖలను మారుస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

## చైనాలో రోబో ట్రాఫిక్ పోలీస్



బీజింగ్, : చైనాలో ట్రాఫిక్ నియంత్రణకు సరికొత్త విధానం అమల్లోకి వచ్చింది. కూడళ్లలో వాహనాల రద్దీని నియంత్రించేం దుకు అధికారులు రోబో ట్రాఫిక్ పోలీసులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏఐ టెక్నాలజీతో పనిచేసే రోబో పోలీస్ వాహనదారులకు తగిన సూచన లు, హెచ్చరికలు చేస్తుంది. ఎవరైనా తన మాట వినకపోతే సమీపంలో ఉన్న పోలీసులను రోబో అలర్ట్ చేస్తుంది. దీంతో వారు అక్కడికి చేరుకుని చర్యలు తీసుకుంటారు. ఇప్పటికే చైనాలోని టెక్నాలజీ హబ్ అయిన  పై రోబో ట్రాఫిక్ పోలీస్‌లు కనిపిస్తున్నాయి. ఇప్పుడు చైనా మీడియాలో ఏఐ టెక్నాలజీతో తయారు చేసిన హ్యూమనాయిడ్ రోబో పోలీస్ చర్చనీయాంశంగా మారింది. 1.8 మీటర్ల ఎత్తు కలిగిన రోబో అచ్చంగా నిజమైన ట్రాఫిక్ పోలీస్ తరహాలోనే రద్దీ రోడ్లపై నిల్చుకుని వాహనదారులకు సూచనలు ఇస్తుంది.

# రావిపూడి అనిల్ తో నవీన్ సినిమా ఫైట్



ఒక సినిమా తీసి సక్సెస్ ని సాధించాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని ఎందుకంటే ఆ సినిమా కథ ఏ జానర్ కి చెందిందిఆ సినిమాను ప్రేక్షకుడికి నచ్చేట్టుగా ఎలా చేయాలి అని దర్శకుడు అనునిత్యం మధనపడుతూ ఒక బెస్ట్ ప్రొడక్ట్ ఇవ్వడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తాడు. ఇక ఇలాంటి సందర్భంలోనే ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం ఒక బెస్ట్ సినిమాను ప్రేక్షకులకు అందించడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాడు. ఈయన సినిమా సినిమాకిమధ్య చాలా ఎక్కువ గ్యాప్ తీసుకుంటాడు. తక్కువ సినిమాలు చేసిన కూడా ప్రేక్షకుడికి నచ్చే సినిమాలు చేయాలనే ఆయన ముందుకు సాగుతున్నాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ', 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' లాంటి సినిమాలతో మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే దసర పండుగను పురస్కరించుకొని అనగన గా ఒక రాజు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ని చేపట్టారు. నవీన్ పోలిశెట్టి గోదారి గట్టున నడుచుకుంటూ వెళ్తుంటే కొంతమం ది ప్రేక్షకులు అతన్ని కలిసి ఏం బాబు ఇలా వెళ్తున్నావు నీ ఫేస్ బ్రైట్‌గా వెలిగిపోతుంది అని అడగగా, మన సినిమా గురించి మీకు తెలుసు కదా అని నవీన్ పోలిశెట్టి అడుగుతాడు. వాళ్లు మాకెందుకు తెలియదు 'అనగనగా ఒక రాజు' అంటూ సినిమా టైటిల్ ని చెప్పేసారు. సినిమా కోసం మేమంతా వెయిట్ చేస్తున్నామంటూ వాళ్ళు చెప్పిన మాటలతో ఇంప్రెస్ అయిన నవీన్ పోలిశెట్టి వాళ్ళందరికి టికెట్లనుఫ్రీగా ఇస్తున్నాను అంటూ ప్రకటించారు. దాంతో తనసినిమాని చాలా డిఫరెంట్ వేలో ప్రజెంట్ చేస్తున్నాడంటూ అలాగే ప్రమోషన్స్ భారీ లెవెల్లో చేస్తున్నాడు అంటూ సోషల్ మీడియా లో కొన్ని కథనలైతే వెలువడుతున్నాయి. ఇక ఇంతకుముందు అనిల్ రావిపూడి లాంటి దర్శకుడు సైతం 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు భారీగా ప్రమోషన్స్ చేపట్టి సినిమాను జనాల్లోకి తీసుకెళ్లి సూపర్ సక్సెస్ ని సాధించాడు. ఇప్పుడు ఈ సినిమాని సైతం ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇక ఈ క్రమంలోనే నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం అనిల్ రావిపూడి కి గట్టిపోటీ ఇస్తు ప్రమోషన్స్ చేపట్టడం అనేది నిజంగా చాలా గొప్ప విషయం అంటూ చాలా మంది సినిమా మేధావులు సైతం వాళ్ళ అభిప్రాయాలను తెలియజేస్తుండటం విశేషం

# వి. శాంతారామ్ బయోపిక్‌లో హీరోయిన్‌గా తమన్నా..



భారతీయ సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు, సుప్రసిద్ధ దర్శకుడు, నటుడు, నిర్మాత అయిన దిగ్గజ చలనచిత్రకారుడు వి. శాంతారామ్ జీవితం ఇప్పుడు వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ఆయన అద్భుతమైన సినీ ప్రయాణం ఆధారంగా బాలీవుడ్‌లో ఒక భారీ బయోపిక్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ఈ బయోగ్రాఫికల్ డ్రామాకు ఆయన పేరునే 'వి. శాంతారామ్'గా ఖరారు చేశారు మేకర్స్. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టైటిల్ పాత్ర (వి. శాంతారామ్ పాత్ర)లో ప్రముఖ బాలీవుడ్ యువ నటుడు సిద్దాంత్ చతుర్వేది నటించబోతుండగా.. అభిజీత్ శిరీష్ దేశ్‌పాండే దర్శకత్వం వహించనున్నారు. ఇప్పటికే మూవీ నుంచి సిద్దాంత్‌చతుర్వేది ఫస్ట్ లుక్‌ని విడుదల చిత్రబృందం తాజాగా క థానాయికను పరిచయం చేసింది. ఈసినిమాలోహీరోయిన్‌గా తమ న్నానటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భం గా తమన్నా భాటియా ఫస్ట్‌లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది.
ఈ బయోపిక్‌ను రాహుల్ కిరణ్ శాంతారామ్, సుభాష్ కాలే మరియు సరిత అశ్విన్ వర్దే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వి. శాంతారామ్ యొక్క అద్భుతమైన సినీ ప్రయాణాన్ని చూపించనుంది. సైలెంట్ యుగం (మూకీ సినిమాల కాలం) నుంచి టాకీలు (శబ్దంతో కూడిన సినిమాలు) ఆపై కలర్ సినిమా యుగం వరకు ఆయన చేసిన కృషి, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన ఘనమైన ప్రస్థానాన్ని ఈ చిత్రం తెరకెక్కించనుంది.
శాంతారామ్ సినీ ప్రస్థానం: 1901నవంబర్ 18, 1901లో మహారాష్ట్రలోనికోల్హాపూర్‌లో జన్మించిన వి.శాంతారామ్ 1921లో నటుడిగా వెండితెరపై అడుగుపెట్టాడు. అనంతరం నటనతో పాటు మొత్తం 55కి పైగా సినిమాలకు దర్శకత్వం వహించాడు. ప్రభాత్ ఫిల్మ్ కంపెనీ (1929), రాజ్‌కమల్ కళామందిర్ (1942) లాంటి సంస్థలు స్థాపించి 92 సినిమాలకు పైగా నిర్మాతగా వ్యవహరించాడు. శాంతారామ్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం అతడిని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (1985), పద్మవిభూషణ్ (1992 మరణానంతరం) లతో సత్కరించింది.

# అందాన్ని తప్పించుకుని తిరుగుతున్న అదృష్టం!



ఇప్పుడంటే రాన్రాను తెరపై కథానాయికలకు చోటు లేకుండా పోతోందిగానీ, ఒకప్పుడు ముగ్గురేసి హీరోయిన్స్ సందడి చేసిన సినిమాలు ఉన్నాయి. ఆ ముగ్గురి వైపు నుంచి చూపించలేని గ్లామర్ ను కొసరు వేయడానికి ఓ ఐటమ్ గాళ్ కావలసి వచ్చేది. ఎందుకంటే సినిమాకి కథాకథనాలు ఎంత అవసరమో, గ్లామర్ కూడా అంతే అవసరమని భావించేవారు. వాళ్ల అభిప్రాయం సరైనదేనని మాస్ ఆడియన్స్ నిరూపించేవారు. అయితే ఆ మధ్య కాలంలో ఓ అందాల హీరోయిన్ తెరపై తెల్ల కలువలా విరిసింది. విశాలమైన కళ్లతో .. విరుగుడు లేని చూపులతో కుర్రకారు ప్రేక్షకులకు కునుకు లేకుండా చేసింది. చక్కని కనుముక్కుతీరుతో వెండితెరకు వెలుగు తీసుకొచ్చిన బ్యూటీగా ఆమెను గురించి చెప్పుకున్నారు. ఆ సుందరి పేరే అనూ ఇమ్మాన్యుయేల్. అనూ లోని ప్రత్యేకమైన ఆకర్షణ ఆమెకి వరుస అవకాశాలు దక్కేలా చేశాయి. దాంతో ఈ బ్యూటీ ఒక రేంజ్ లో దూసుకెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు.
నాని 'మజ్ను'తో ఎంట్రీ ఇచ్చిన ఈ సుందరి, 'అజ్ఞాతవాసి' .. 'నా పేరు సూర్య' సినిమాలతో టాప్ హీరోయిన్ కేటగిరీలోకి వెళ్లిపోతుందని అభిమానులు అనుకున్నారు. కానీ ఆ సినిమాలు మాత్రమే కాదు, ఆ తరువాత చేసినవి కూడా సరిగ్గా ఆడలేదు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఈ కోల కళ్ల భామ పేరు ఎక్కడా వినిపించడం లేదు. అదృష్టం ఎదురుపడితే అమ్మడు తప్పుకుపోయిందా? లేదంటే అదృష్టమే తప్పించుకుని పోయిందా? అనేదే అభిమానులకు అర్థం కానీ ప్రశ్నగా మిగిలిపోయింది.

# పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే




ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిం ది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధిం చి మరో కథానాయిక పేరు వినిపిస్తుంది. ఈ మూవీలో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నా యి. అయితే రాధికా విజయ్‌కి జోడిగా నటిస్తుందా లేదా విలన్ పాత్రలో నటిస్తుందా తెలియాల్సి ఉంది. దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని

టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరి సేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించ బోతున్నట్లు


పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం. 12లో ధోని చిత్రంతో తమిళంలోకి అడుగుపెట్టిన రాధికా ఆప్టే ఆ తర్వాత కబాలి, బాలకృష్ణ లెజెండ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

# ఇక ఆషికా రంగనాథ్ ను ఆపడం కష్టమే!



వెండితెరపై వెలుగు రేఖలా తళుక్కున మెరిసే కథానాయికలు కొందరైతే, వెన్నెల ధారలా తెరపై నుంచి జారిపోయి ప్రేక్షకుల గుండె గదుల్లోకి చేరిపోయే కథానాయికలు మరికొందరు. అందం .. ఆకర్షణతో పాటు నాజూకుతనంతో ఆకట్టుకునే అలాంటి కథానాయికల జాబితాలో ఆషికా రంగనాథ్ ఒకరుగా కనిపిస్తారు. ఆషికా అంటే ఆకాశం నుంచి జారిపోయిన అందాల చందమామ అనే విషయం ఆడియన్స్ కి తొలి సినిమాతోనే అర్థమైపోయింది. 'అమిగోస్' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన ఈ తమలపాకు లాంటి అమ్మాయి, ఆ తరువాత 'నా సామిరంగ' సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకి ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. దాంతో ఆ సినిమాకి వెళ్లిన వాళ్లంతా థియేటర్లలో తమ మనసులు పారేసుకునే బయటికి వచ్చారు. ఇక ఈ సుందరి ఇక్కడ వరుసబెట్టి సినిమాలు చేయడం ఖాయమని అనుకున్నారు .. కానీ అలా జరగలేదు. ఆషికా ఆచితూచి కథలను ఎంచుకోవడమే ఇందుకు కారణమని అనుకోవాలి. ప్రస్తుతం ఆమె తెలుగులో 'విశ్వంభర' .. తమిళంలో 'సర్దార్ 2' .. కన్నడలో 'గత వైభవ' సినిమాలతో బిజీగా ఉంది. ఈ కన్నడ సినిమా వచ్చేనెల 14వ తేదీన థియేటర్లకు రానుంది. ఇక 'సర్దార్ 2'.. 'విశ్వంభర' కూడా భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్టులే. ఈ సినిమాలు హిట్ కొడితే ఇక ఆషికను ఆపడం కష్టమేననే టాక్ బలంగా వినిపిస్తోంది. సీనియర్ స్టార్ హీరోల సరసన ఆమె బిజీగా కావడం ఖాయమేనని అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ చెప్పిన పూజా హెగ్డే..



ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత తెలుగులో అంతగా అవకాశాలని అందిపుచ్చుకోలేకపోయింది. దాదాపు స్టార్ హీరోలందరితో కలిసి నటించిన పూజా హెగ్డేకి ఇటీవలి కాలంలో టాలీవుడ్ ఆఫర్స్ లేవు. పూజా తెలుగులో సినిమా చేయక మూడేళ్లు అవుతుంది. పూజా హెగ్డేకి డీజే దువ్వాడ జగన్నాథం సినిమా మంచి గుర్తింపు తీసుకు రాగా, ఆ తర్వాత అల వైకుంఠపురములో అద్భుతంగా నటించి బుట్టబొమ్మగా అందరి మనసులలో నిలిచింది. పూజా నటించిన అరవిందసమేత వీరరాఘవ, మహర్షి లాంటి చిత్రాలు హిట్స్ కావడంతో పూజా టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా మారింది. అయితే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తర్వాత పూజా హెగ్డేకి ఒక్క హిట్ రాలేదు. రాధే శ్యామ్, ఆచార్య నిరాశ పరచగా డబ్బింగ్ మూవీ బీస్ట్ తో పాటు హిందీ సినిమాలు సర్కస్, కిసీకా భాయ్ కిసీకా జాన్, దేవా సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215